
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
8-5-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 35

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ఉగ్ర తండాలపై 'రక్త సిందూరం'

అమాయక మహిళల నుదుటి నుంచి ముష్కరులు తుడిచేసిన సిందూరం వారి పాలిట రక్తసిందూరమే అయింది. దెబ్బతిన్న పులి పంజా విసిరితే ఎలా ఉంటుందో పాక్‌కు, దాని ప్రేరేపిత ఉగ్ర మూకలకు తెలిసొచ్చింది. పహల్గాం ఉగ్ర దాడికి భారత్ అంతకంతా బదులు తీర్చుకుంది. పాక్, పీఓకేల్లోని 9 ప్రాంతాలపై సైన్యం విరుచుకుపడింది. లష్కరే, జైషే వంటి ఉగ్ర సంస్థల ప్రధాన స్థావరాలతో పాటు శిక్షణ శిబిరాలను సమూలంగా తుడిచిపెట్టింది. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టి 'ఆపరేషన్ సిందూర్'ను దిగ్విజయంగా పూర్తి చేసింది. 'జైహింద్' అంటూ పహల్గాం మృతులకు ఘనంగా నివాళులు అర్పించింది.

పహల్గాం ఉగ్ర దాడికి పక్షం రోజుల్లోనే భారత్ బదులు తీర్చుకుంది. అమాయక పర్యాటకులను పాశవికంగా పొట్టన పెట్టుకున్న ఉగ్ర ముష్కరులకు జన్మలో మర్చిపోలేని గుణపాఠం నేర్పింది. వారిని ప్రపంచం అంచుల దాకా వేటాడైనా కలలో కూడా ఊహించనంత కఠినంగా శిక్షిస్తామన్న ప్రధాని ప్రతిజ్ఞను సైన్యం దిగ్విజయంగా నెరవేర్చింది. ప్రతీకార దాడుల విషయంలో పూర్తి స్వేచ్ఛనిస్తూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంది.




## పాక్ ఉగ్ర తండాలపై విరుచుకుపడ్డ భారత్

## 100మందికి పైగా ఉగ్రవాదులు హతం

- 'పహల్గాం'కు బదులు తీర్చుకున్న భారత్
- 'ఆపరేషన్ సిందూర్'తో గర్జించిన సైన్యం
- ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ సంయుక్త ఆపరేషన్
- విరుచుకుపడ్డ క్షిపణులు, బాంబులు, డ్రోన్లు
- జైషే, లష్కరే ప్రధాన స్థావరాలు ధ్వంసం
- పదుల కొద్దీ ఉగ్ర శిక్షణ కేంద్రాలు కూడా
- మనందరికీ ఎంతో గర్వకారణం: మోదీ

2లో




## పేరు పెట్టింది మోదీనే

న్యూఢిల్లీ: దేశమంతటా ఎక్కడ విన్నా 'ఆపరేషన్ సిందూర్' ప్రతిధ్వనులే. అతికినట్టుగా సరిపోయిన ఆ పేరును స్వయంగా ప్రధాని మోదీయే సూచించారు. పహల్గాం దాడిలో ఉగ్రవాదులు పురుషులను మాత్రమే ఎంచుకుని భార్యల ముందే వారిని కాల్చి చంపడం తెలిసిందే. వాళ్లలో లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ భార్య హిమాన్షికైతే కనీసం కాళ్ల పారాణి కూడా ఆరలేదు.

2లో



## అజార్ కుటుంబసభ్యులు హతం

**10 మంది మరణించారని స్వయంగా ప్రకటించిన జైషే చీఫ్**

**బహావల్పూర్‌లో భారత దాడిలో మరో నలుగురు హతం**

లాహెూర్: పాకిస్తాన్‌లోని బహావల్పూర్ నగరంలో భారత్ జరిపిన దాడుల్లో

పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటాక మెరుపు దాడులు చేసింది. అంతర్జాతీయ ఉగ్రవాదులు మౌలానా మసూద్ అజర్ సారథ్యంలోని జైషే మహ్మద్, హాఫీజ్ సయీద్ నేతృత్వంలోని లష్కరే తొయిబాతో పాటు హిజ్బుల్ ముజాహిదీన్ తదితర ఉగ్ర తండాల వెన్ను విరిచింది. వాటి ప్రధాన స్థావరాలతో పాటు శిక్షణ శిబిరాలను కూడా నేలమట్టం చేసేసింది.



### అత్యవసర సేవల ఉద్యోగుల

# 'సెలవులు రద్దు'

- ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీఎం రేవంత్ సమీక్ష
- మంత్రులు, అధికారులంతా హైదరాబాద్‌లోనే అందుబాటులో ఉండాలి
- ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేయొద్దు
- మనమంతా సైన్యంతోనే అన్న సందేశం ఇవ్వాలన్న ముఖ్యమంత్రి
- కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలకు సీఎం, డిప్యూటీ సీఎం ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలో అత్యవసర సేవలు అందించే అన్ని విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకుని హైదరాబాద్‌లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించింది. పాకిస్తాన్‌లో ఉగ్రవాద

మిగతా 2లో

## ఈసారి అధికారం మనదే

- చంద్రబాబుకు తగిన శాస్తి తప్పదు
- సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారు: వైఎస్ జగన్
- చంద్రబాబు ప్రభుత్వం హామీల అమల్లో ఘోరంగా విఫలమైంది
- కూటమి మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం లేదు
- పార్టీ కార్యకర్తలపై చంద్రబాబు చేస్తున్న దుర్మార్గాలను చూస్తుంటే చాలా బాధేస్తోంది

2లో

## గెజిట్‌పై స్టే ఇవ్వలేం!

- కృష్ణా, గోదావరి బోర్డులకు ప్రాజెక్టుల అప్పగింత వ్యవహారంపై సుప్రీంకోర్టు
- ప్రాజెక్టులు అప్పగించాలని 2021లో కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ
- గెజిట్ నోటిఫికేషన్‌ను సవాలు చేసిన తెలంగాణ
- ఈ పరిస్థితిలో స్టే ఇవ్వడం సాధ్యం కాదని సుప్రీం స్పష్టీకరణ
- తదుపరి విచారణ జూలై 28కి వాయిదా

## ముగ్గురు మంత్రులు ఔట్... ?

2లో

- మహానాడు తర్వాత మంత్రివర్గ విస్తరణ.
- కేబినెట్ లో నాగబాబు కు ఛాన్స్.
- మరో బీజేపీ నేతకు బెర్త్.
- పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు.
- మంత్రులపై ఇంటెలిజెన్స్ నిఘా.
- ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తున్న సీఎం.
- తెరపైకి వాసం శెట్టి, కొండపల్లి, రాం ప్రసాద్ రెడ్డి పేర్లు.

మహానాడు తర్వాత కేబినెట్ విస్తరణకు చంద్రబాబు ముహూర్తం ఖరారు చేశారా... ? పవన్ సోదరుడు నాగబాబు కు కేబినెట్ లో కీలక పదవి దక్కనుందా... ? బీజేపీ నుంచి మరొకరికి మంత్రి పదవి ఇవ్వనున్నారా... ? అంటే అవుననే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలైంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సమయంలోనే దాదాపు అన్ని కేబినెట్ బెర్త్ లను పూర్తి చేశారు. అయితే ఒక్క ఖాళీ మాత్రం అలాగే ఉంచారు. దీంతో ఆ ఒక్క బెర్త్ కోసం చాలా మంది ప్రయత్నాలు మొదలుపెట్టారు. అయితే దాన్ని పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు కేటాయిస్తామని చంద్రబాబు ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు అది కూడా జరగలేదు. దీంతో మంత్రివర్గ విస్తరణ ఉంటుందా...? ఉండదా...? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అయితే మహానాడు తర్వాత కేబినెట్ ను విస్తరించేందుకు చంద్రబాబు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ విస్తరణలో మెగా బ్రదర్ నాగబాబు తో పాటుగా బీజేపీకి మరో మంత్రి పదవి... టీడీపీ నుంచి ఇద్దరికి ఛాన్స్ దక్కనున్నట్లు తెలుస్తోంది. అంతే కాకుండా ముగ్గురు మంత్రులపై వేటు పడే అవకాశం ఉందని సమాచారం.

# ముగ్గురు మంత్రులు ఔట్... ?

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ బ్యూరో, క్రైమ్ మిర్రర్

మహానాడు తర్వాత కేబినెట్ విస్తరణకు చంద్రబాబు ముహూర్తం ఖరారు చేశారా... ? పవన్ సోదరుడు నాగబాబు కు కేబినెట్ లో కీలక పదవి దక్కనుందా... ? బీజేపీ నుంచి మరొకరికి మంత్రి పదవి ఇవ్వనున్నారా... ? అంటే అవుననే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలైంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సమయంలోనే దాదాపు అన్ని కేబినెట్ బెర్త్ లను పూర్తి చేశారు. అయితే ఒక్క ఖాళీ మాత్రం అలాగే ఉంచారు. దీంతో ఆ ఒక్క బెర్త్ కోసం చాలా మంది ప్రయత్నాలు మొదలుపెట్టారు. అయితే దాన్ని పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు కేటాయిస్తామని చంద్రబాబు ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు అది కూడా జరగలేదు. దీంతో మంత్రివర్గ విస్తరణ ఉంటుందా...? ఉండదా...? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అయితే మహానాడు తర్వాత కేబినెట్ ను విస్తరించేందుకు చంద్రబాబు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ విస్తరణలో మెగా బ్రదర్ నాగబాబు తో పాటుగా బీజేపీకి మరో మంత్రి పదవి... టీడీపీ నుంచి ఇద్దరికి ఛాన్స్ దక్కనున్నట్లు తెలుస్తోంది. అంతే కాకుండా ముగ్గురు మంత్రులపై వేటు పడే అవకాశం ఉందని సమాచారం.

ఈ నెలాఖరులో కడప వేదికగా టీడీపీ మహానాడు జరుగనుంది. ఆ తర్వాత జూన్ 12 నాటికి ప్రభుత్వం ఏర్పాటై తొలి ఏడాది పూర్తి కానుంది. ఈ సమయంలోనే పాలనాపరంగా కొన్ని కీలక నిర్ణయాలకు చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గం లోనూ మార్పులు ఉంటాయని పార్టీలో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే



మెగా బ్రదర్ నాగబాబు ను మంత్రివర్గం లోకి తీసుకోవడంపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. కాగా నాగబాబు ఎమ్మెల్సీ గా ఎన్నికయ్యారు. దీంతో నాగబాబు కు మంత్రి పదవి ఇస్తున్న నేపథ్యంలో బీజేపీ నుంచి మరో మంత్రి పదవి కోసం ప్రతిపాదన వచ్చినట్లు సమాచారం. సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకొని బీజేపీ నుంచి అభ్యర్థిని ఫైనల్ చేయనున్నారు. కేంద్ర కేబినెట్ లో ఏపీ నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నారు. ఈ క్రమంలో ఏపీ కేబినెట్ లోనూ బీజేపీ నుంచి ఇద్దరు మంత్రులు ఉండాలనే చర్చ తెరమీదకు వచ్చింది. అందులో భాగంగా బీజేపీ నుంచి ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన పైన చర్చ జరుగుతున్నట్లు కమలం పార్టీ నేతలు చెబుతున్నారు. ఇదిలా వుండగా మంత్రివర్గ ప్రక్షాళనలో భాగంగా ఇద్దరు మంత్రులను పక్కన పెట్టే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది.

ప్రస్తుత మంత్రుల్లో కొందరి పనితీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. ప్రతీ కేబినెట్ భేటీ లోనూ మంత్రులకు చంద్రబాబు దిశానిర్దేశం చేస్తున్నారు. అయినా కొందరు మంత్రులు తమ తీరు మార్చుకోకపోవడం పై చంద్రబాబు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. అదే విధంగా కొందరు మంత్రుల వ్యవహార శైలిపై ఫిర్యాదులు వస్తున్నాయి. అయితే తాజాగా మంత్రులతో సీఎం చంద్రబాబు లంచ్ మీటింగ్స్ నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో వారి పనితీరును వివరిస్తూనే... తీరు మారకుంటే మార్పు తప్పదని హెచ్చరిస్తున్నారు చంద్రబాబు. ఈ జాబితాలో వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, రాం ప్రసాద్ రెడ్డి వంటి వారి పేర్లు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పుడున్న మంత్రుల్లో కొందరి శాఖలను మార్చే అవకాశం ఉందని సమాచారం. కొంతమంది మంత్రులు తమ పేషీల్లో అవినీతి అధికారులను పెట్టుకోవడం, శాఖాపరంగా కొందరు అవినీతికి పాల్పడుతుండడం ముఖ్యమంత్రి పేషీ దృష్టికి వచ్చింది. అందుకే అలాంటి మంత్రుల శాఖలను మార్చడం ద్వారా వాటికి అడ్డుకట్ట వేయాలనే ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్లు తెలుస్తోంది. వైసీపీ నుంచి వచ్చిన కొందరి శాఖలతో పాటు రాయలసీమకు చెందిన ఓ మంత్రి శాఖను కూడా మార్చే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అలాగే నాగబాబు కు ఇప్పటికే జనసేన మంత్రులు నిర్వహిస్తున్న శాఖల్లో ఓ శాఖను కట్టబెడతారని తెలుస్తోంది.

## అజార్ కుటుంబసభ్యులు హతం

(మొదటి పేజీ తరువాయి)



లాహౌర్: పాకిస్తాన్‌లోని బహావల్పూర్ నగరంలో భారత్ జరిపిన దాడుల్లో ఉగ్రసంస్థ జైషే మొహమ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజార్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆయన కుటుంబంలో పది మంది హతమయ్యారు. ఈ వివరాలను స్వయంగా ఆయనే పాకిస్తాన్ మీడియాకు వెల్లడించినట్లు సంబంధిత ప్రకటన పేర్కొంది. బహావల్పూర్‌లోని జామియా మసీద్ సుభాన్ అల్లాహ్ శిబిరం సముదాయంపై భారత్ జరిపిన క్షిపణి దాడిలో అజార్ సోదరి, ఆమె భర్త, అజార్ మేనల్లుడు, అతని భార్య, మరో మేనల్లుడు, ఉమ్మడి కుటుంబంలోని ఐదుగురు చిన్నారులు చనిపోయారు. వీరితోపాటే అజార్‌కు అత్యంత సన్నిహితమైన వ్యక్తి, అతని తల్లి, మరో ఇద్దరు వ్యక్తులూ మరణించారు. ఈ దాడిలో గాయపడిన వారిని దగ్గర్లోని విక్టోరియా ఆస్పత్రికి తరలించారు. 1999లో ఐసీ%-%814 విమానాన్ని హైజాక్ చేశాక దానిని విడిచిపెట్టాలంటే అజార్‌ను వదిలేయాలని హైజాకర్లు డిమాండ్‌చేయడం, తప్పని పరిస్థితుల్లో అజార్‌ను జైలు నుంచి వదిలేయడం తెల్సిందే. విడుదలైన నాటి నుంచి అజార్ పాకిస్తాన్ కేంద్రంగా ఉగ్రకార్యకలాపాలను ఉధృతం చేశాడు. సుభాన్ శిబిరం అలియాస్ ఉస్మానో అలీ క్యాంపస్‌గా పిలుచుకునే ఈ ప్రాంగణాన్ని జైషే ఉగ్రసంస్థ ప్రధాన కార్యాలయంగా అజార్ వినియోగించుకుంటున్నాడు. 18 ఎకరాల ఈ ప్రాంతం నుంచే జైషే ఉగ్రసంస్థలోకి కొత్త వాళ్ల రిక్రూట్‌మెంట్లు, విద్వేష బోధన, శిక్షణ, నిధుల సేకరణ తదితర కార్యకలాపాలు కొనసా గుతుంటాయి. 2019 మేలో అజార్‌ను ఐక్య రాజ్యసమితి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది.

# ఉగ్ర తండాలపై 'రక్త సిందూరం'

(మొదటి పేజీ తరువాయి)

'ఆపరేషన్ సిందూర్' పేరిట 25 నిమిషాల దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. త్రివిధ దళాలు పూర్తి సమన్వయంతో, అత్యంత కచ్చితత్వంతో ఆపరేషన్ నిర్వహించాయి. ఎయిర్ టు ఎయిర్ మిసైల్స్‌తో వైమానిక దళం, సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణులతో ఆర్మీ ద్విముఖ వ్యూహంతో ఏక కాలంలో దాడులకు దిగాయి. అత్యాధునిక స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హామర్ ప్రెసిషన్ బాంబులు, గైడెడ్ బాంబ్ కిట్లు, ఆత్మాహుతి డ్రోన్లతో 9 ఉగ్రవాద శిబిరాలను నామరూపాల్లేకుండా తుడిచిపెట్టేశాయి. వీటిలో ఐదు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉండగా నాలుగు స్వయానా పాక్ గడ్డ మీదే ఉండటం విశేషం! బాలాకోట్ దాడుల మాదిరిగా పాక్ గగనతలంలోకి వెళ్లకుండా మన ఎయిర్‌ఫోర్స్ అమ్ములపొదిలోని అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాలు సరిహద్దులకు ఇవతలి నుంచే అరగంట లోపే పని ముగించేశాయి.

అర్ధరాత్రి 1:05కు మొదలైన దాడులు 1:30కు ముగిశాయి. ఆ వెంటనే 1:44 గంటలకు రక్షణ శాఖ ప్రకటన విడుదల చేసింది. "కాసేపటి క్రితం ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. పాక్, పీఓకేల్లో నుంచి భారత్‌పై ఉగ్ర దాడులకు వ్యూహరచన చేసిన ఉగ్రవాద మౌలిక వ్యవస్థలపై దాడులు చేశాం. ఉద్రిక్తతలకు తావులేని రీతిలో, పూర్తి కచ్చితత్వంతో కేవలం ఉగ్ర శిబిరాలను మాత్రమే ధ్వంసం చేశాం. పాక్ సైన్యాన్ని, సైనిక వ్యవస్థలను, పౌరులను ఏ మాత్రమూ లక్ష్యం చేసుకోలేదు. లక్ష్యాల ఎంపిక, దాడిలో ఆ మేరకు పూర్తి సంయమనం పాటించాం" అని వెల్లడించింది.

"ఈ రోజు మనం చరిత్ర సృష్టించాం. భారత్ మాతా కీ జై" అంటూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "పహల్గాం బాధితులకు న్యాయం జరిగింది. జైహింద్" అని సైన్యం పేర్కొంది. దాడుల వీడియోను ఎక్స్‌లో ఉంచింది. మృతుల్లో జైషే చీఫ్ అజర్ కుటుంబానికి చెందిన 10 మంది ఉన్నారు. దీన్ని అజర్ కూడా ధ్రువీకరించాడు. జైషే ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడుల్లో వారితో పాటు తన నలుగురు సన్నిహిత సహచరులు కూడా మరణించినట్టు చెప్పుకొచ్చాడు. పాక్ ప్రేరేపిత ఉగ్ర తండాల పీచమణచేలా అద్భుతంగా సాగిన సైనిక చర్య భారతీయులందరికీ గ్వకారణమంటూ ప్రధాని మోదీ ప్రస్తుతించారు.

భారత దాడుల్లో 26 మందే మరణించారని, 46 మందికి పైగా గాయపడ్డారని పాక్ చెప్పుకుంది. సరైన సమయంలో ప్రతీకారం తీర్చుకుంటామంటూ తొలుత ప్రగల్భాలకు దిగినా కాసేపటికే దిగొచ్చింది. గట్టి ప్రతి చర్యలు తప్పవంటూ బీరాలు పలికిన రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, 'ఇప్పటికైనా ఉద్రిక్తతలు పెరగకుండా భారత్ చూస్తే మేమూ సహకరిస్తాం' అంటూ సాయంత్రానికల్లా మాట మార్చారు. ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో బైసారన్ మైదానంలో 26 మంది పర్యాటకులను లష్కరే ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపడం తెలిసిందే.

**అద్భుత నైపుణ్యం దాడులపై నిపుణులు**

సైన్యం ఆపరేషన్ సిందూర్‌ను అమలు చేసిన తీరును రక్షణ నిపుణులు ఎంతగానో కొనియాడుతున్నారు. ఉగ్ర శిబిరాల పరిసరాల్లోని నివాసాలు తదితరాలకు ఏమాత్రమూ నష్టం జరగకుండా, కేవలం లక్ష్యాలను మాత్రమే నేలమట్టం చేస్తూ అత్యంత కచ్చితత్వంతో దాడులు జరపడం అద్భుతమని చెబుతున్నారు. "పాక్ సైనిక స్థావరాలు, కీలక మౌలిక వ్యవస్థల వంటివాటి జోలికే వెళ్లకుండా సంయమనం పాటించడం నిస్సందేహంగా అద్భుతమైన దౌత్య ఎత్తుగడే. తద్వారా ప్రతీకార దాడులకు దిగేందుకు పాక్‌కు ఎలాంటి సాకూ లేకుండా పోయింది.

పైగా 9 ఉగ్ర శిబిరాల్లో 4 స్వయానా పాక్ భూభాగంలోనే ఉండటంతో ఆ తండాలను దాయాది ఇప్పటికీ పెంచి పోషిస్తోందని నిర్ద్వంద్వంగా నిరూపణ అయింది. దాంతో పాక్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారింది. అంతర్జాతీయ సమాజం ముందు మరోసారి ధూర్త దేశంగా మిగిలింది" అని వారు వివరించారు. దాడులు చేసిన ప్రాంతాల్లో కొన్ని సరిహద్దుల నుంచి ఏకంగా 100 కి.మీ. లోపల ఉండటం విశేషం. తద్వారా పాక్‌లో ఏ లక్ష్యాన్నైనా, ఎప్పుడైనా అత్యంత కచ్చితత్వంతో ఛేదించే సత్తా తనకుందని భారత్‌కు మరోసారి నిరూపించింది. దాడుల విషయంలో సైన్యం అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించింది. పక్కాగా వ్యవహరించి అత్యంత విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించింది. నిఘా వర్గాలు పక్షం రోజుల పాటు నిరంతరాయంగా శ్రమించి లష్కరే, జైషే తదితర ఉగ్రవాద సంస్థ శిబిరాలతో పాటు ప్రధాన కార్యాలయాల ఆనుపానులను పక్కాగా సేకరించాయి. వాటి ఆధారంగా ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగాయి.

# 'సెలవులు రద్దు'

శిబిరాలపై మంగళవారం అర్ధరాత్రి భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. త్రివిధ దళాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ దాడుల నేపథ్యంలో మనమంతా సైన్యంతో ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ సమయంలో రాజకీయాలకు, పార్టీలకు తావు లేదని అన్నారు. మీడియా, సోషల్ మీడియాలో ప్రభుత్వ ఉద్యోగులు అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు.

**రక్తం, ఆహారం నిల్వలు సిద్ధంగా ఉంచుకోవాలి**

బ్లడ్ బ్యాంకుల్లో రక్తం నిల్వలు సిద్ధంగా ఉంచుకోవాలి. ఇందుకోసం రెడ్ క్రాస్‌తో సమన్వయం చేసుకోవాలి. అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. ప్రైవేటు ఆస్పత్రుల్లో పడకల అందుబాటుపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలి. ఆహార నిల్వలు కూడా తగినంత ఉండేలా చూడాలి. సైబర్ దాడులు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. ఫేక్ న్యూస్ ప్రచా రం చేసే వారిపై ఉక్కు పాదం మోపాలి. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో ఆందోళన మరింత పెరిగే అవకాశం ఉంది. ఇలాంటి వాటిని అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రత పెంచాలి. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, అన్ని విదేశీ రాయబార కార్యాలయాలు, ఐటీ సంస్థల దగ్గర కూడా భద్రత పెంచాలి. నగరంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలి.

# గెజిట్‌పై స్టే ఇవ్వలేం!

హైదరాబాద్: తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి పరీవాహకంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణను కృష్ణా నదీయాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), గోదావరి నదీ యాజమాన్య బోర్డు(జీఆర్ఎంబీ)కు అప్పగించాలని ఆదేశిస్తూ 2021 జూలై 15న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై ప్రస్తుత పరిస్థితిలో స్టే విధించడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గెజిట్ నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ గతంలో తెలంగాణ రాష్ట్రం దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన డివిజన్ బెంచి విచారణ జరిపింది. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి ఉన్న వాటాలను ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పంపిణీ చేసేందుకు గాను అంతర్రాష్ట్ర నదీ జల వివాదాల చట్టం 1956లోని సెక్షన్ 3 కింద కృష్ణా ట్రిబ్యునల్%-%2కు కేంద్రం అదనపు మార్గదర్శకాలు (టీఓఆర్) జారీ చేసిన నేపథ్యంలో అంతకు ముందు జారీ చేసిన గెజిట్‌పై స్టే విధించాలని తెలంగాణ తరపు న్యాయవాది వాదించారు. గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన మూడేళ్ల తర్వాత ఇప్పుడు ఎందుకు స్టేను కోరుతున్నారని సుప్రీంకోర్టు ప్రశ్నించగా, గెజిట్ ఇంకా అమల్లోకి రాలేదని బదులిచ్చారు. 'అమల్లోకి రానప్పుడు స్టే ఎందుకు? అలాంటి ఉపశమనం ఇవ్వలేము'అని కోర్టు స్పష్టం చేసింది.

# పేరు పెట్టింది మోదీనే

న్యూఢిల్లీ: దేశమంతటా ఎక్కడ విన్నా 'ఆపరేషన్ సిందూర్' ప్రతిధ్వనులే. అతికినట్టుగా సరిపోయిన ఆ పేరును స్వయంగా ప్రధాని మోదీయే సూచించారు. పహల్గాం దాడిలో ఉగ్రవాదులు పురుషులను మాత్రమే ఎంచుకుని భార్యల ముందే వారిని కాల్చి చంపడం తెలిసిందే. వాళ్లలో లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ భార్య హిమాన్షికైతే కనీసం కాళ్ల పారాణి కూడా ఆరలేదు. పెళ్లయిన ఆరు రోజులకే నూరేళ్లూ నిండిన భర్త మృతదేహం వద్ద ఆమె ఆక్రందన అందరినీ కలచివేసింది. ఉగ్రవాదులు అమాయక మహిళల నుదుటి సిందూరాన్ని తుడిపేసినందున ప్రతీకార చర్యకు ఆ పేరే బాగుంటుందని సూచించినట్టు కేంద్ర వర్గాలు తెలిపాయి. దాడుల విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చిన ఆ యన, ఆపరేషన్‌ను ఆద్యంతం పర్యవేక్షించారు.

ప్రధాని మోదీ సారథ్యంలో బుధవారం కీలక సమావేశాలు జరిగాయి. తొలుత కేంద్ర కేబినెట్, అనంతరం భద్రతా వ్యవహారాలపై కేబినెట్ కమిటీ (సీసీఎస్) భేటీ అయ్యాయి. ఆపరేషన్ సిందూర్‌ను ముక్త కంఠంతో అభినందిస్తూ కేబినెట్ తీర్మానం ఆమోదించింది. మన సైన్యం దేశానికి గర్వకారణమని మోదీ అన్నారు. దాడులు జరిపిన తీరును కొనియాడారు. మరోవైపు కేంద్రం గురువారం ఉదయం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది.

# ఈసారి అధికారం మనదే

అమరావతి: మన ప్రభుత్వం ఇస్తున్న ప్రతి పథకాన్నీ ఆపేయడంతో పాటు చంద్రబాబు చెప్పింది చేయకపోవడం వల్ల ప్రజలు కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని వైఎస్సార్‌సీపీ(%హా=జూ%) అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(%హా జీుస్రుఱఅ వీశీష్ట్రుఱఅ =వ ుుఎ%) అన్నారు. ప్రజలు చంద్రబాబు తీరును గమనిస్తున్నారని, ఓటు అనే వారి ఆయుధంతో చంద్రబాబుకు తగిన శాస్తి తప్పదని చెప్పారు. సరైన సమయంలో ప్రజలు, దేవుడు మొట్టికాయలు వేస్తారని.. వచ్చే ఎన్నికల్లో అఖండ విజయంతో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం పార్లమెంటు నియోజకవర్గాల పార్టీ పరిశీలుకులు, రీజినల్ కో%-%ఆర్డినేటర్లతో వైఎస్ జగన్ సమావేశముయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు.. జరుగుతున్న పరిణామాలపై చర్చించి, పార్టీని మరింతగా బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. 'మనల్ని అభిమానించే వారిని కొడుతున్నారు.. ఇబ్బంది పెడుతున్నారు. నన్ను అభిమానించినందుకే కదా.. వీళ్లకు దెబ్బలు తగులుతుున్నాయన్నది నన్ను బాధిస్తోంది. వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంది. వాళ్లకు ఏదైనా జరిగితే ముందు బాధపడేది నేనే. అందుకే జగన్ 2.0లో ఈ మాదిరిగా ఉండదని స్పష్టంగా చెబుతున్నా. మొదటి ప్రాధాన్యత ఉంటుంది' అని స్పష్టం చేశారు. కార్యకర్తల్లో ఇప్పటికే మంచి చైతన్యం వచ్చిందని, కేడర్ ధైర్యంగా నిలబడిందని అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా తాను ఎక్కడికి వెళ్లినా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు తరలి వస్తున్నారని, రాష్ట్రంలో అరాచక పాలన పట్ల వివిధ రూపాల్లో వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రాజకీయాలతో సంబంధం లేని వారిని కూడా కక్షలకు గురి చేస్తుండటం పట్ల ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహం ఉందని తెలిపారు. మన ప్రభుత్వ హయాంలో మన పథకాల ద్వారా పేదల నోట్లోకి నాలుగు వేళ్లూ వెళ్లేవని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలు తింటున్న కంచాన్ని చంద్రబాబు లాగేశారని చెప్పారు. వారి కడుపు కొట్టారని మండిపడ్డారు. వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. చంద్రబాబు రాజకీయాలను ఒక దారుణమైన స్థాయికి తీసుకెళ్లారు. రాజకీయాల్లో ఇలాంటి పరిస్థితులు రాకూడదని మన ప్రభుత్వ హయాంలో చాలా కష్టపడ్డాం. చాలా మంది నాయకులను మన పరిపాలనలో కట్టడి చేశాం.

## ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ప్రతి ఉద్యోగికి శిక్షణ

నుంచి డీజీపీ వరకు అందరూ నైపుణ్యాలు మెరుగు పర్చుకోవాలని సూచించారు. బుధవారం సచివాలయంలో ప్రణాళిక, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. 'నేను కూడా నిత్యం మెరుగైన సేవలందించేందుకు అవసరమైన సామర్థ్యాల పెంపుపై దృష్టి పెడతాను. కొత్త విషయాలు నేర్చుకుంటా. టెక్నాలజీ గురించి తెలుసుకుంటా. సాంకేతికత ద్వారా పాలనతో ఎలాంటి మార్పులు తేవచ్చనేది తెలుసుకుంటాను. ప్రతి ఉద్యోగి శిక్షణ ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చు. సేవల్లో నాణ్యత పెరుగుతుంది' అని చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం చేరుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కాగా, నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ వచ్చే నెల నాటికి రూపొందిస్తామని చెప్పారు. కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన నివేదికలు ఒకటి జూన్ నాటికి, మరొకటి సెప్టెంబర్ నాటికి రూపొందుతాయని అధికారులు వివరించారు.దకీలక విధానాలైన జీరో పావర్టీ పీ4, జనాభా నిర్వహణ అంశాలను విజన్‌లో పొందుపరుస్తారు. ప్రతి

## మిస్ వరల్డ్ పోటీలు.. ఉచితంగానే ఇక్కడ ఎంట్రీ పాసులు




హైదరాబాద్ వేదికగా ఈ నెల 10 నుంచి నెలాఖరు వరకు జరగనున్న ప్రపంచ సుందరి అందాల పోటీలను మీరు కూడా ప్రత్యక్షంగా చూడొచ్చు. మిస్ వరల్డ్ అవ్వాలనే కోరికతో జాతీయ స్థాయిలోనే ఏటా పదిలక్షలకు పైగా అమ్మాయిలు దరఖాస్తు చేసుకుంటారు. ఈ పోటీల కోసం ప్రపంచవ్యాప్తంగా ఏటా 150కంటే ఎక్కువ దేశాలే ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. ఇలా ఎంతో ప్రత్యేకత ఉన్న ఈ పోటీలు ఇప్పుడు హైదరాబాద్‌లో జరుగుతుండటంతో ప్రత్యక్షంగా చూడాలని చాలామందిలో ఆసక్తి పెరుగుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన కాంప్లిమెంటరీ ఎంట్రీ పాసులను అందించనున్నట్టు తెలంగాణ పర్యాటక శాఖ(Telangana Tourism%) పేర్కొంది. అందాల పోటీలను చూడాలని ఆసక్తి ఉన్నవారు టూరిజం శాఖ అధికారిక వెబ్సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఎంపికైన వారికి ఒక మెయిల్ పంపుతామని వారు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు https://tourism.telangana.gov.in%/ లో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. అందుకు ఎలాంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే, బుక్‌మైషో ద్వారా డబ్బుల చెల్లించి ఎంట్రీ పాసులు కొనుగోలు చేసుకునే అవకాశం కూడా ఉంది.

# హైదరాబాద్‌లో వైమానిక దాడుల మాక్‌డ్రిల్

### ఇది మాక్‌డ్రిల్.. ఎవరూ భయభ్రాంతులకు లోనుకావొద్దు: సీపీ సీవీ ఆనంద్

### హైదరాబాద్‌లో సాయంత్రం 4 గంటలకు సైరన్లు


### అప్రమత్తతే లక్ష్యంగా హైదరాబాద్‌లో విపత్తు నిర్వహణ డ్రిల్

### లోపాలను సమీక్షించి, సరిదిద్దుతామని సీపీ వెల్లడి






హైదరాబాద్ నగరంలో ఈరోజు సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఒక్కసారిగా సైరన్లు మోగిన ఘటన నగరవాసులను ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే, ఇది కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన సివిల్ మాక్‌డ్రిల్‌లో భాగమని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ప్రజల్లో విపత్కర పరిస్థితులపై అవగాహన పెంచడంతో పాటు, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని పరీక్షించేందుకే ఈ సన్నాహక కార్యక్రమం చేపట్టామని, దీనిపై ఎవరూ భయభ్రాంతులకు లోనుకావాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో మాక్‌డ్రిల్ పూర్తయిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, "పారిశ్రామిక సైరన్‌లు, పెట్రోల్ బంకుల వాహనాల సైరన్లు, పోలీస్ వాహనాల సైరన్లను ఏకకాలంలో మోగించాం. సైరన్ మోగిన వెంటనే ప్రజలు ఎక్కడివారు అక్కడే సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సూచనలు జారీ చేశాం. నగరంలోని నాలుగు వ్యూహాత్మక ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా భావించి, మాక్‌డ్రిల్‌ను నిర్వహించాం" అని వివరించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పనితీరు, వారి ప్రతిస్పందన సమయాన్ని ఈ మాక్‌డ్రిల్స్ ద్వారా అంచనా వేశామని కమిషనర్ తెలిపారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ, పురపాలక, పోలీస్, అగ్నిమాపక, విద్యుత్, రవాణా తదితర కీలక శాఖల సిబ్బంది వెంటనే నిర్దేశిత ప్రాంతాలకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఈ మాక్‌డ్రిల్‌లో భాగంగా క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడం, మంటలను అదుపు చేయడం వంటివి ప్రదర్శించినట్లు చెప్పారు. ఫైరింజన్లు, అంబులెన్సులు వేగంగా సంఘటనా స్థలాలకు చేరుకునేందుకు ట్రాఫిక్ పోలీసులు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయగా, వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించి, తీవ్రంగా గాయపడిన వారిని స్ట్రెచర్లపై ఆసుపత్రులకు తరలించే డ్రిల్ చేపట్టారని తెలిపారు. "ఇలాంటి విపత్కర ఘటనలు సంభవించినప్పుడు ప్రభుత్వ యంత్రాంగం ఎంత సమర్ధవంతంగా, సమన్వయంతో పనిచేస్తుందో అంచనా వేయడమే ఈ మాక్‌డ్రిల్ ఉద్దేశం. కొన్ని లోపాలను కూడా గుర్తించాం. త్వరలోనే అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, వాటిని అధిగమించేందుకు కృషి చేస్తాం. భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని మెరుగైన చర్యలు తీసుకుంటాం" అని సీపీ ఆనంద్ తెలిపారు. ప్రజలు ఎలాంటి తప్పుడు వార్తలను నమ్మవద్దని, ఏదైనా సహాయం అవసరమైతే డయల్ 112కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. ఇది కేవలం ప్రజల అప్రమత్తత కోసమే చేపట్టిన సన్నాహక చర్య అని ఆయన పునరుద్ఘాటించారు.



## కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు.. 26 మంది మావోయిస్టులు మృతి

**తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి.**

చర్ల: తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ మేరకు అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అల్లూరి జిల్లాలో ఎదురుకాల్పులు.. నలుగురు మావోయిస్టులు మృతి మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

## ప్రజాధనం వృథా కానివ్వం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కేంద్ర జలసంఘం చైర్మన్‌తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు.**



హైదరాబాద్: కేంద్ర జలసంఘం చైర్మన్‌తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ, కృష్ణా నదిపై టెలిమెట్రీల ఏర్పాటుకు విజ్ఞప్తి చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు తొలి విడతలో 45 టీఎంసీలు, సమ్మక్క - సారక్క ప్రాజెక్టుకు 44 టీఎంసీలు కేటాయించాలని కోరారు. పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. టెలిమెట్రీల ఏర్పాటుకు కావాల్సిన నిధులను కేఆర్‌ఎంబీకి ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఉత్తమ్ తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికలో మేడిగడ్డ నిర్మాణం, డిజైన్‌లో లోపాలు ఉన్నాయన్నారు. ఒక ప్రాంతంలో నిర్మిస్తామని డీపీఆర్‌లో చెప్పి.. మరోచోట నిర్మించారని తెలిపారు. సీడబ్ల్యూసీలో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని ఎన్‌డీఎస్‌ఏ నివేదికలో సూచించిందన్న ఆయన.. దీనిపై ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నామన్నారు. ప్రజా ధనం వృథా కానివ్వబోమని చెప్పారు.

## ఘోర ప్రమాదం.. లిఫ్ట్ తెగిపడి ముగ్గురి మృతి

హైదరాబాద్: నగరంలో వరుస లిఫ్ట్ ప్రమాదాలు భయపెడుతున్నాయి. జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. డంపింగ్ యార్డు నిర్మాణ పనుల్లో లిఫ్ట్ తెగిపడి ముగ్గురు కార్మికులు మృతి చెందారు. పవర్ ప్లాంట్‌లో చిమ్నీ అమర్చుతుండగా లిఫ్ట్ ఒక్కసారిగా కూలిపోయింది. మృతులను ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సురేష్ సర్కార్ (21), ప్రకాశ్ మండల్ (24), అమిత్రాయ్ (20)గా పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గత నెల సూరారంలోని ఓ రెసిడెన్సీలో లిఫ్ట్ మీద పడటంతో అక్బర్ పాటిల్ (39) అనే ఆర్‌ఎంపీ వైద్యుడు మృతి చెందారు. అపార్ట్‌మెంట్ లిఫ్ట్ గుంతలో పడిన బంతిని తీసేందుకు ప్రయత్నించిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. లిఫ్ట్ గుంతలోకి తలపెట్టినప్పుడు పైనుంచి ఒక్కసారిగా లిఫ్ట్ పడటంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఘటనలో నాంపల్లిలో లిఫ్ట్‌లో ఇరుక్కుని నరకం అనుభవించి చిన్నారి కన్నుమూసిన ఘటన తెలిసిందే. కాగా, మెహదీపట్నంలోని ఆసిఫ్‌నగర్ ఠాణా పరిధి సంతోష్‌నగర్‌కాలనీలో నాలుగున్నరేళ్ల చిన్నారి సురేందర్ లిఫ్ట్‌లో ఇరుక్కుని మరణించడం విషాదం నింపింది.

## బండ్లగూడలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా

**నిరసన చేపట్టిన ఎంఐఎం కార్పొరేటర్లు, మహిళా నాయకుల అరెస్ట్**

**అక్రమ నిర్మాణాలపై సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామన్న హైడ్రా అధికారులు**




హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు వ్యతిరేకంగా హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (హైడ్రా) అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. చంద్రాయాణగుట్ట నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ మండలం, అక్బర్ నగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇక్కడ సర్వే నంబర్లు 303 నుంచి 306 వరకు విస్తరించి ఉన్న సుమారు 2000 గజాల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి, అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని గుర్తించిన హైడ్రా బృందం వాటిని కూల్చివేసింది. ఇటీవలి కాలంలో చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో వెలుస్తున్న అక్రమ కట్టడాలపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. ఈ తాజా చర్యలతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అయితే, హైడ్రా చేపట్టిన ఈ కూల్చివేత కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ పలువురు ఎంఐఎం కార్పొరేటర్లు, మహిళా నాయకులు ఆందోళనకు దిగారు. "హైడ్రా రంగనాథ్ డౌన్ డౌన్" అంటూ వారు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ నిరసనల నేపథ్యంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో, పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న పలువురు ఎంఐఎం నాయకులు మరియు మహిళా నాయకులను అదుపులోకి తీసుకున్నారు. హైడ్రా దాడుల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా ఆ ప్రాంతంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. ప్రభుత్వ స్థలాలు లేదా చెరువు శిఖం భూముల్లో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే, ఆ సమాచారాన్ని తమకు అందిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారుల వర్గాలు ఈ సందర్భంగా స్పష్టం చేశాయి. అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతామని, ప్రభుత్వ భూముల పరిరక్షణే తమ లక్ష్యమని వారు తేల్చిచెప్పారు.



## ఆపరేషన్ సిందూర్.. తెలంగాణ మంత్రి నినాదాలు

సిద్దిపేట పెహల్గాంలో 28 మంది అమాయక పౌరుల ప్రాణాలు తీసి పాకిస్తాన్‌లో నక్కిన ఉగ్రమూకలను ఏరివేయడమే లక్ష్యంగా భారత్ సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడంపై దేశవ్యాప్తంగా జయజయధ్వానాలు మారుమోగుతున్నాయి. అమాయకులను పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పారంటూ ప్రశంసిస్తున్నారు. దీనిపై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా స్పందించారు. సిద్దిపేట జిల్లా కోహెడ గ్రామంలో 41 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై హర్షం వ్యక్తం చేస్తూ భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడి ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై గట్టి చప్పట్లతో అభినందనలు తెలుపుతున్నానన్నారు.

## దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

### ఈ నెల 10 వరకు విమాన రాకపోకలపై నిషేధం

### విమానాలను రద్దు చేసిన పలు విమానయాన సంస్థలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత గగనతలంలో కొంత మేర కేంద్రం ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పటికే అనేక విమాన సర్వీసులు రద్దయ్యాయి. బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచి పోయాయి. ఈ నెల పదివారకు ఆయా విమానాశ్రయాల నుంచి రాకపోకలను నిషేధించారు. అలాగే విమానసర్వీసులను రద్దుచేశారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10వ తేదీ వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పుర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు- వెల్లడించింది.

## ఎడిటోరియల్




# పాక్‌తో యుద్ధ పరిస్థితులు

పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో భారత ప్రధాని మోడీ చేపట్టాల్సిన పలు విదేశీ పర్యటనలు రద్దయ్యాయి. రద్దుకు గల కారణాలను కేంద్రం వెల్లడించినప్పటికీ దేశీయ అంశాలకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా విదేశీ పర్యటనలు రద్దైనట్టు- తెలుస్తోంది. ఈ నెలలో క్రోయేషియా, నార్వే, నెదర్‌ల్యాండ్స్ పర్యటించాల్సి ఉండగా ఇది ర్దదైంది. మరో రెండు రోజుల్లో చేపట్టాల్సిన రష్యా పర్యటనను కూడా ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు. నాజీలపై సోవియట్ యూనియన్ విజయాన్ని పుస్కరించుకుని మే 9 విక్టరీ డే వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనాల్సి ఉండగా పర్యటన చివరి నిమిషంలో రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని రష్యా ప్రతినిధి కూడా ధ్రువీకరించారు. భారత్ తరపున మరో అధికారి హాజరు కావొచ్చని అన్నారు. పహల్గాం దాడికి కారణమైన పాక్ ఉగ్రమూకలను అంతమొందించేందుకు భారత్ దయాది దేశంలోని ఉగ్రస్థావరాలపై సైనిక దాడులు బుధవారం అర్ధరాత్రి1.44 గంటలకు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం తొమ్మిది స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 70కి పైగా ఉగ్రవాదులు అంతమయ్యారు. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటు-ంబసభ్యులు 10 మంది కూడా అంతమయ్యారు.ఇదిలా ఉంటే, ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత ప్రధాని మోదీ రాష్ట్రపతి ముర్మూతో సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అంతకుమునుపు, కేబినెట్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని పరిస్థితిని సమీక్షించారు. ఇక పహాల్గాం బాధితుల తరుపున ప్రతీకారం తీర్చుకున్న త్రివిధ దళాలను దేశప్రజలు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ప్రముఖులు మొదలు సామాన్యులకు సోషల్ మీడియావేదికగా సెల్యూట్ చేస్తున్నారు. ప్రధాని మోదీ కూడా త్రివిధ దళాలను, కేబినెట్‌ను ఈ సందర్భంగా ప్రశంసించారు.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మోడీ భేటీ

### ఆపరేషన్ సిందూర్‌పై వివరించిన ప్రధాని

### నేడు అఖిలపక్ష సమావేశానికి ప్రభుత్వం పిలుపు




పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపు నిచ్చింది. గురువారం ఉదయం 11 గంటలకు జరగబోయే ఈ భేటీలో.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాలను ఆయా పార్టీల నేతలకు ప్రభుత్వం వివరించనుంది. జాతీయ భద్రత విషయంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు- సమాచారం. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తదితరులు ఈ భేటీకి హాజరుకానున్నారు. మరోవైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు. పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఎలాంటి నిర్ణయాల-కై-నా తమ మద్దతు ఉంటు-ందని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఈ మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ నిర్వహించనుంది. ప్రస్తుత పరిణామాలపై కాంగ్రెస్ నేతలు ఈ భేటీ-లో చర్చించనున్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు, డీజీపీలు, ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష చేపట్టనున్నారు. ఈ భేటీ-కి జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమబెంగాల్ సీఎంలు, గవర్నర్లు, అధికారులు హాజరుకానున్నారు. ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసింది. ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు- వార్తలొస్తున్నాయి. బవహల్పూర్(జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు- తెలుస్తోంది.

# భారత్ గర్జన ...సింధూరం మెరిసింది..

సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు.

సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ - భారత ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోంది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు- ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్ని చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్ష్యిత అర్ధరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత




భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువాలాల పాటు పకడ్బందీగా తెరవెనుక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం. ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్ళీ కల్లో కూడా వూహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్‌కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజలకు అర్ధరాత్రి వేళ పాక్‌పై భారత్ దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్‌తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్ధాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్‌లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు.

హిందువా కాదా అని తేల్చుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారత్‌ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్‌ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు, పాక్ భూభాగంలోని మొత్తం 9 ఉగ్రస్థావరాల పై సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహకందని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్ధితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా చూడాలి. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారత్చేసిన హెచ్చరికతో పాక్ దారికి రావాలి. లేకుంటే ప్రపంచ పటంలో పాక్ ఆనవాళ్లు కూడా ఉండవని గుర్తించాలి.

# భారత్ ఓపికను పరీక్షించిన పాక్

**ఉగ్రమూకల శిక్షణ స్థావరాల సమచారాం సేకరణ**

**లక్ష్యిత దాడులనుసురక్షితంగా పూర్తి చేసేలా వ్యూహం**

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూరంతో దాడులు చేసి వందమంది ఉగ్రమూకలను మట్టుబెట్టింది. ఇంతకాలం ఎంతో ఓపికాగా ఉంటున్న క్రమంలో పాక్ తీరుతో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది. ఇక్కడి స్థావరాల గుట్టును భారత్ నిఘా వర్గాలు ఎప్పటినుంచో సేకరించి పెట్టాయి. మొత్తం స్థావరాల గుట్టును పసిగట్టారు. అందుకే లక్ష్యిత దాడులు చురుకుగా చేయగలిగారు. బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు పన్నడం వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హాఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50-100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు-.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర

స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్ఎస్జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50-100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం.

మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు- చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ముష్కరులు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమిర్ హమ్జా, అబ్దుల్ రెహ్మాన్ అబ్ది, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. ఖలిస్థాన్ -టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారా ÷-లగైడింగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు. సియల్‌కోట్‌లోని మెహ్మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు- ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20-25 మంది ఉంటారు. బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు- ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. పూంఛ్-రాజౌరి-రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ- మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమనార్హం. ఇక్కడ 125 మంది శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు- ఉన్నాయి. ఏ సమయంలోనైనా కనీసం 50 మంది ఉంటారు. హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్

ఖారీజరార్ ఈ కేంద్రానికి హెడ్. జైషే వ్యవస్థాపక సభ్యుల్లో ఒకడు. గతంలో హర్కత్ ఉల్ ముజాహిద్దీన్‌లో పనిచేశాడు. 2016 నగ్రోటాలోని బాలెనీ ఆర్మీ క్యాంప్‌పై దాడిలో ఇతడి హస్తం ఉన్నట్లు- ఎన్ఐఏ వెల్లడించింది. పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జైషే తన ఆయుధాలు, మందుగుండును దశాకా మర్కజ్ నుంచి తరలించి ఇక్కడ నిల్వ చేయడం మొదలుపెట్టింది. అవసరమైనప్పుడు షకూర్ స్వయంగా ఆయుధాలను తన వాహనంలో సియాల్‌కోట్‌కు తరలిస్తాడు. 2023 ఏప్రిల్ 20న పూంఛ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణం అని సమాచారం. కోట్లిలోని మస్కర్ రహీల్ షహీద్. పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. దాదాపు 200 మందికి ఉగ్ర శిక్షణ ఇచ్చేలా దీనిని నిర్మించారు.

# మణికొండలో ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండలో వాసవి మాత జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆర్య వైశ్య ఆఫీసర్స్ అండ్ ప్రొఫెషనరల్స్ అసోసియేషన్ పుప్పాలగూడ శాఖ అధ్యక్షులు ధరం వేణుమాధవ్ ఆధ్వర్యంలో భాగ్యలక్ష్మీ కాలనీలో వాసవి మాత జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండలోని వాసవి మహిళాలందరూ గత తొమ్మిది రోజుల నుంచి పారాయణం పటిస్తూ ఉత్సవాల్లో పాల్గొన్నారు. గత తొమ్మిది రోజులుగా నవరాత్రులని ఒక్కొక్కరింట్లో ఒక్కొక్క అవతారంలో పూజలు చేసి అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలంతా దైవచింతన కలిగి ఉండాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలంతా దైవచింతన కలిగి ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డితో కలిసి వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి దర్శనం చేసుకున్నారు. వార్షికోత్సవానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలకుండా నిర్వహకులు భారీ ఏర్పాట్లు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణారె%ొ

## రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులుగా పసుపుల సందీప్‌ముదిరాజ్ ఎన్నిక



గండిపేట్(క్రైం మిర్రర్): నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు పసుపుల సందీప్‌ముదిరాజ్ అన్నారు. డివిజన్ అధ్యక్షులుగా ఆయనను నియమిస్తు జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సందీప్‌ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షునిగా నియమించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, బొక్క బాల్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్‌యాదవ్, జిల్లా కార్యదర్శి కొమురయ్య, కె.హరికిషన్‌జి, సోల్కర్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డివిజన్‌లో బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. గతంలో రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పపని చేసిన అనుభవం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వ ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చైతన్యం చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపు లక్ష్యంగా పని చేస్తానన్నారు.



## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాక్ డ్రిల్

గండిపేట్(క్రైం మిర్రర్): భారత, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లాకలెక్టర్ సూచనల ఆధారంగా బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్‌పూర్ చౌరస్తాలో జాతీయ స్థాయి పౌర రక్షణ మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. కమీషనర్ బి.శరత్‌చంద్ర, రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ డీఐలు సైరన్‌ను మోగించి యుద్ధా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మేనేజర్ ఈ.మంజులత, డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, మున్సిపల్ సిబ్బంది, పోలీసులు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## గండిపేట మండల సీఐటీయూ కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్

గండిపేట్(క్రైం మిర్రర్): కార్మికులంతా ఐక్యమత్యంగా ఉద్యమించినప్పుడే తమ హక్కులను సాధించుకోగలమని గండిపేట మండల సీఐటీయూ కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మే 20వ తేదీన జరిగే సమ్మె నోటీసులను బుధవారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అనసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల ఐదు శాతం ఉన్న పెట్టుబడిదారుల వద్ద 70 శాతం ఆదాయం పొగుపడగా 50 శాతం ప్రజల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే ఉండి రోజు గడబడమే కష్టంగా మారిందన్నారు. పేదరికం 17 శాతంకి పెరిగిందన్నారు. పెరిగిన ద్రవయోల్బణం పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు కార్మిక, పేద, ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయన్నారు. ఈ నెల 20వ తేదీన కార్మికుల హక్కుల సాధన కోసం చేపట్టే సమ్మెను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, జవాన్లు సురేష్, సుభాష్, నరేందర్, జగన్, రామాజంనేయులు, నవీన్, రాము, తౌపిక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.






## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కల్వకుర్తి డిఎస్పి ఆధ్వర్యంలో కల్వకుర్తి సిఐ నాగార్జున, కల్వకుర్తి సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అందరు ఎస్సైలు వారి సిబ్బంది 50 మందితో బుధవారం కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తూ ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాలను పట్టుకుని స్టేషన్కు తరలించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు కూడా నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా 73 వాహనాలను అదుపులోకి తీసుకొని 8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. వీరందరినీ గురువారం కల్వకుర్తి కోర్టులో ప్రవేశపెడతామని ఆయన తెలిపారు.

## మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసిన మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు



గండిపేట్(క్రైం మిర్రర్): మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి గత 13 సంవత్సరాలుగా ఓబుళాపురం మైన్స్ కేసులో ఎదుర్కొన్న ఒడిదుడుకులకు స్వస్తి పలుకుతూ నాంపల్లి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కోర్టు సత్యమేవ జయతే నినాదాన్ని బలపరుస్తూ తనను నిర్దోషిగా తేల్చి చెప్పిన చెప్పింది. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు బుధవారం సబితాఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అంతకు ముందు కార్యకర్తలతో కలిసి టపాకాయలు కాల్చి, మితాయిలు పంచడంలో భాగస్వాములైయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సీతారం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు పట్లోల రూపారెడ్డి, అందే లక్ష్మణ్‌రావు, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, విజయలక్ష్మీ, రాజేంద్రప్రసాద్, జైరామ్, భానుచందర్, సుమనళిని, రమణమూర్తి, కందద ప్రవీణ్‌కుమార్, అశోక్, ఎస్.రేఖ, బిందు, మౌనేష్, మహేష్, శేఖర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమికి పంగనామాలు... అడ్డుకున్న రెవిన్యూ అధికారుల..

### అనుమతులు లేకుండానే కరెంట్ కనెక్షన్.. భూమి చదును..

### నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ పంచాయతీ అధికారులు..!?

### కబ్జా చేస్తే చర్యలు తప్పవు– తహసీల్దార్ బక్క శ్రీనివాస్..



మంత్రిగూడ (క్రైమ్ మిర్రర్):- ఎలాంటి అనుమతులు లేకుండా భూమి కబ్జా చేసి, ఇంటి నిర్మాణానికి పూనుకున్న సదరు వ్యక్తికి రెవెన్యూ అధికారులు షాక్ ఇచ్చారు.. మీకున్న అనుమతులు ఏంటని ప్రశ్నించారు.. ప్రభుత్వ భూమి అని తెలిసి, ఎవరి అనుమతితో బోర్ వేసి, భూమిని చదును చేసి, కరెంట్ కనెక్షన్ తీసుకున్నావని అధికారులు ప్రశ్నించారు.. ఇక పూర్తి వివరాలలోకి వెళ్తే మండలంలోని మేటిచందాపురం గ్రామ పరిధిలో గల సర్వే నెంబర్ 112 నందు ఓ వ్యక్తి, ఎలాంటి అనుమతులు లేకుండా భూమిని కబ్జా చేసి, ఇంటి నిర్మాణం చెయ్యాలని చూస్తున్నారన్న విషయం తెలుసుకున్న, మర్రిగూడ తహసీల్దార్ బక్క శ్రీనివాస్, తమ సిబ్బందిని క్షేత్ర స్థాయి పరిశీలనకు పంపి వివరాలు తెలుసుకున్నారు.. ఎలాంటి అనుమతులు లేకుండానే, రోడ్డు పక్కన గల సుమారు 5గుంటల భూమి కబ్జాకు చేస్తున్న ప్రయత్నం చట్ట విరుద్ధమన్నారు.. వారి వద్ద ఉన్న అనుమతులను చూపాలని, లేదంటే పూర్తి విచారణ పూర్తయ్యే వరకు, పనులను ఆపాలని సూచించారు.. ప్రభుత్వ భూముల కబ్జాకు ప్రయత్నం చేస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.. ఇంత జరుగుతున్నా గ్రామస్థాయి అధికారులు, కరెంట్ అధికారులు నిమ్మకు నీరెత్తటంపై అనేక అనుమానాలకు దారితీస్తుందని, వెంటనే ఈ భూ కబ్జాపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు..

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నాలి


### గండిపేట మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్




గండిపేట్(క్రైం మిర్రర్): శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ సీడీపీవో ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ మాధవికి సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు అందజేశారు. గండిపేట మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు ఖచ్చితంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాం కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సుధారాణి, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు

గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడలోని శ్రీశ్రీశ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్‌రావు, దేవాలయ ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ మాజీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గూడెపు రాఘవులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గోరంట్ల గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా

### యువత భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి,చదువు విలువను గుర్తించాలి.

### అభివృద్ధి లో ఆదర్శంగా ఉండాలి, నేరాలకు పలడితే కఠిన చర్యలు ఉంటాయి.

### సూర్యాపేట అడిషనల్ ఎస్పీ జనార్దనరెడ్డి

**క్రైమ్ మిర్రర్ మద్దిరాల:** మద్దిరాల మండలం గోరంట్ల గ్రామంలో పోలీసు భరోసా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ జనార్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూప్రజలకు చట్టాల గురించి వివరిస్తూ యుత కోసం సమాజం కోసం గ్రామం కోసం పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నము. క్రింది స్థాయి నుండి ఎదిగి ఉన్నత స్థాయికి చేరిన వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి, జీవితంలో తప్పటడుగు వేస్తే మళ్ళీ సరిదిద్దుకోవటం చాలా కష్టం అవుతుంది, సమయం వృధా అవుతుంది అన్నారు. చదువు విలువను గుర్తించాలి, ప్రతి ఒక్కరూ లక్ష్యంతో పెట్టుకుని చదువుకోవాలి ఉన్నత స్థాయికి ఎదగాలి, గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి అన్నారు. తప్పులు, నేరాలకు పాల్పడితే చట్టంలో ఎలాంటి శిక్షలు ఉన్నాయి అనేది చట్టం రూపొందించారు, చట్టానికి లోబడి నడుచుకోకపోతే, క్షణికావేశంలో, క్షేణిక ఆనందం కోసం తప్పులు, నేరాలు చేస్తే జీవితకాలం జైలు శిక్షలు అనుభవించాల్సి వస్తుంది అన్నారు. తగాదాలు గొడవలు ఉంటే చట్టపరిధిలో పరిష్కరించుకోవాలి అన్నారు. అత్యాశకు పోయి సైబర్ మోసగాళ్ళకు చిక్కితే ఆర్థికంగా లూటీ




చేస్తారు, తక్కువ వడ్డీకి లోన్ వచ్చినది ప్రాసేసింగ్ ఫీజు కట్టాలి అంటే నమ్మి డబ్బులు చెల్లించవద్దు, ఎన్నికల సమయంలో తారతమ్యాలను, గొడవలకు పోయి ఇబ్బందులు పాడతారు అన్నారు, అవగాహన లేకుండా చట్టాన్ని ఉల్లంఘించి ఇతరుల పై, ఇతరుల ఆస్తులపై దాడులు చేయవద్దు అని తెలిపినారు, సమాజంలో అవగాహన లోపం వల్ల నేరాలకు పాల్పడి జీవితాలను జైలుపాలు చేసుకోవద్దు అన్నారు.సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం వారు పాటలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మద్ధిరాల ఎస్సై వీరన్న, ఏఎస్ఐ మల్లయ్య, జరీనా గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.



## అధునాతన మిషన్‌లతో డ్రైనేజీల క్లీనింగ్

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** అధునాతన పద్ధతిలో మిషన్‌లను ఉపయోగిస్తు డ్రైనేజీలను క్లీనింగ్ చేయిస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్‌లోని కపిలనగర్ కాలనీలో అండర్ డ్రై నేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. బండ్లగూడలో సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఆపరేటర్స్‌తో మేకనైస్ట్ అండర్ డ్రై నేజీ క్లినింగ్ చేపడుతున్నామన్నారు. ప్రజలు తమ డ్రై నేజీల్లో చెత్త, చెదారం, కవర్లు, వ్యర్థాలను వేయవద్దు అన్నారు. అవి ఇరుక్కుపోయి డ్రై నేజీ నీరు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు మల్లేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో మైనార్టీల ఏకతా సమావేశం

### భారత సైనికులకు మద్దతు



గండిపేట్(క్రైం మిర్రర్): భారత సాయుధ దళాల పట్ల మద్దతును తెలియజేస్తూ మణికొండ మైనార్టీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో షేక్ ఆరిఫ్ మహ్మద్ నేతృత్వంలో మస్జిద్%-%ఈ%-%హలీమా నెక్నాంపూర్ వద్ద శాంతియుత ఏకతా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రముఖులు తమ ప్రసంగాల్లో దేశ ఐక్యత, మత సామరస్యంపై దృష్టిసారించి, భారత సైనికులకు మద్దతుగా తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ముస్లింలు దేశ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేస్తూ దేశభక్తి సందేశాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఫెడరేసన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. మతాలు వేరైనా మనమందరం భారతీయులమే అనే సందేశంతో సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఖుర్షీద్, సలాం సాబ్, హమీద్, అదిల్, అజీముద్దీన్‌బైగ్, ఫర్హత్‌బైగ్, యూనుస్, అజీజ్, జియా, ప్రసాద్, లక్ష్మీప్రసాదర్ తదితరులు పాల్గొన్నారు.

## షాట్‌సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం

### సినీ కొరియోగ్రఫర్ మృతి



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటు చేసుకోని ఓ సినీ కొరియోగ్రాఫర్ మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పుప్పాలగూడ శ్రీనగర్ కాలనీ కుతుబ్ ఆర్కేడ్ అపార్ట్‌మెంట్‌లో పోరేటి వీరేందర్‌రెడ్డి(38) డ్యాన్స్ కొరియోగ్రాఫర్. కుటుంబ సభ్యులు పోరేటి ప్రకాష్‌రెడ్డి, విజయ, పిల్లలు మౌతిక, నిషాంత్‌రెడ్డిలు ఒక గదిలో పడుకున్నారు. అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో పోరేటి వీరందర్‌రెడ్డి పడుకున్న గదిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. మరో గదిలో నిద్రిస్తున్న కుటుంబ సభ్యులు గమనించి స్థానికులకు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకోని మంటలను ఆర్పివేసి గదిలో ఉన్న వీరేందర్‌రెడ్డిని బయటకు తీసి సీపీఆర్ ప్రయత్నం చేశారు. అప్పటికే మరణించారని వైద్య సిబ్బంది ధృవీకరించారన్నారు. ఈ అగ్నిప్రమాదంలో ఫర్నీచర్, దుస్తులు, పత్రాలు తదితర గృహపకరణాలు భారీగా దెబ్బతిన్నాయి. పోరేటి వీరందర్‌రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆరిజిన్స్ ఐవిఎఫ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్సీ తాత మధు



ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): ఖమ్మం నగరం బైపాస్ రోడ్ లో నందు నూతనంగా ఏర్పాటుచేసిన ఆరిజిన్స్ ఐవిఎఫ్ సెంటర్ కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ దొండేటి అశ్విని కుమార్ చావా శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి వందనం – దేశ భద్రతలో సైనికుల పాత్ర అమూల్యమైనది

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

### ఆపరేషన్ సిందూర్‌కు వందనం – ఉగ్రవాద నిర్మూలనలో సైన్యానికి శభాష్

**గండిపేట్ ( క్రైమ్ మిర్రర్ ) :** రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అమాయక ప్రజలను హత్య చేసిన ఉగ్రవాద మూకలపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్'కు గౌరవంగా వందనం తెలిపారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ మెరుపు దాడులు నిర్వహించడం దేశం గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఉగ్రవాద సంస్థలను మూలంతో కూడి పెకిలించేందుకు భారత సైన్యం చేస్తున్న కృషికి రాష్ట్రం, దేశం అంతా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.దేశ భద్రత విషయంలో పార్టీలకతీతంగా అందరూ సైన్యానికి మద్దతుగా నిలవాలి. భారతీయులందరం ఐకమత్యంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మద్దతుగా నిలబడాలి అని ఆయన పిలుపునిచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ దేశ భద్రతకు కీలకమైన చర్యగా పేర్కొన్నారు. ఉగ్రస్థావరాలపై దాడులు ప్రజల భద్రతకు భరోసానిచ్చాయని, దేశం అంతా ఈ ఆపరేషన్‌ను సంతోషంతో స్వాగతిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో భారత్ వైపు చూడాలంటే శత్రు దేశాలు కూడా వెనుకాడేలా మన సైన్యం చూపించిన ధైర్యం గొప్పది అని పేర్కొన్నారు.







## పట్టా భూమిని కబ్జా చెయ్యాలని చూస్తున్న పటేళ్లు

### చందూరు లొ భూ మాయ జాలం పట్టదారులను పట్ట పగలే చుక్కలు

### పంచనామ చేసి హద్దులు పాతిన భూమిలో రాత్రికి, రాత్రి రోడ్డు

### తమ భూమికి రక్షణ కల్పించాలని బాధితుల మొర



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 07: గత నాలుగు సంవత్సరాల క్రితం కష్ట పడి పొలం కొంటె ఇప్పుడు ఆ భూమి పై కబ్జా దారుల కన్ను పడింది. సంజీవ రెడ్డి అనే బ్రోకర్ ద్వార కొన్న భూమిని అదే భూమిని కబ్జా చెయ్యాలని చూస్తున్నాడు. మెదక్ జిల్లా, చిలప్ చెడ్ మండలంలోని చందూరు గ్రామంలో కొలన్ లక్ష్మీ అనే మహిళ హైదరాబాద్ నుండి వచ్చి 03 ఎకరాల 12 గుంటలన్నర వ్యవసాయ భూమి కొనుగోలు చేశారు. సర్వే నంబర్ 728/ఈ/2, 732, 733/అ, 733/ఆ, 733/ఆ1 గల నంబర్లకు చెందిన భూమి రెవెన్యూశాఖ అధికారులు ద్వార సర్వే చేసి పంచనామ కూడ చేసి హద్దులు పాతారు. అట్టిభూమిలొ వారు ప్రహారి గోడ నిర్మిస్తున్న తరుణంలో శంకర్ రెడ్డి, సంజీవరెడ్డి, నరేందర్ రెడ్డిలు కావాలనే దురుద్యేశం లక్ష్మీ చేసే పనులకు అడ్డుపడితున్నారని విలేకరుల దృష్ఠికి తీసుక వచ్చారు. గతంలో సంజీవ రెడ్డి 6 గుంటల భూమి రిజిస్టర్ చేశిస్తామని చెప్పి 6 గుంటలకు చెందిన సొమ్ము మొత్తం తీసుకుని 4 గుంటలు మాత్రమె రిజిస్ట్రేషన్ చేసి మోసం చేశారని బాధితులు చెప్పారు. అయితే పంచనామ చేసి హద్దులు పాతిన భూమిలో పాతిన కడీలు విరగొట్టి రాత్రి కి రాత్రే రోడ్డు వేశారని బాధితురాలి తమ్ముడు తెలిపారు. తమ పొలంలో కి వచ్చి పనిచెయ్యకుండా అడ్డు పడుతూ తమను భయబ్రాంతులకు గురిచేస్తున్నా శంకర్ రెడ్డి, సంజీవరెడ్డి, నరేందర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసం నాకు బలం: సబితా ఇంద్రారెడ్డి

### నిర్ధోషి తీర్పు %-% నా రాజకీయ జీవితం మరోసారి నిరూపితమైంది

గండిపేట్: (క్రైమ్ మిర్రర్): ఓబులాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టు బెశరత్తుగా నిర్ధోషిగా ప్రకటించిన సందర్భంలో, మాజీ హెూం మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినారు .సబితా ఇంద్రారెడ్డి స్వర్గీయ ఇంద్రారెడ్డి వారసత్వాన్ని కొనసాగిస్తూ, దశాబ్దకాలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు ప్రస్తుత తెలంగాణ రాష్ట్రాల్లో మచ్చలేని నాయకురాలిగా ప్రజల మన్ననలు పొందారు. ఆమె ప్రజాసేవ మరియు శుద్ధ పరిపాలనకు పెట్టిన ముద్ర మరువలేనిది. అని అన్నారు.ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ కురుమ మాట్లాడుతూ...సబితా ఇంద్రారెడ్డి మచ్చలేని రాజకీయ జీవితం గడిపారు. ఆమెపై వచ్చిన ఆరోపణలు కోర్టులో తూటాతో తొలగిపోవడం ఎంతో సంతోషదాయకం. ప్రజల విశ్వాసాన్ని ఆమె నిలబెట్టుకున్నారు. ఆమె నాయకత్వం నుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు. నైతిక విలువలకు ప్రాధాన్యతనిచ్చే నాయకురాలిగా ఆమె చిరస్థాయిగా గుర్తింపునందుకున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి మాట్లాడుతూ...ఈ తీర్పు నా జీవితంలో ఒక గొప్ప విజయం మాత్రమే కాదు, న్యాయవ్యవస్థపై నా నమ్మకానికి గెలుపు. ఇన్ని సంవత్సరాలుగా నన్ను నమ్మిన ప్రతి ఒక్కరి ప్రేమకి, మద్దతుకి నన్ను నీవాళ్ళు చేసిన ప్రతి మాటకి నేను కృతజ్ఞురాలిని. నిజాయితీతో, శుద్ధ మనసుతో పనిచేస్తే న్యాయం తప్పక కలుగుతుందని ఈ రోజు మరోసారి రుజువైంది. ఇది నా విజయమే కాదు %-% ప్రజల నమ్మకం, వారి ఆశీస్సుల విజయమే. ఇకపై మరింత నిబద్ధతతో, ప్రజల ఆశలకి న్యాయం చేయడమే నా లక్ష్యం అని ఆమె భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్, కొంపల్లి జగదీష్ నేత, అశోక్ కుమార్, కార్తీక్ ముదిరాజ్, వేణు, అనిల్, రామకృష్ణ, ప్రవీణ్, సన్నీ, కార్తీక్, సుమన్, సాయి, సంతోష్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో గోల్ మాల్ సహించేది లేదు- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని లారీలలో మిల్లులకు తరలించే సమయంలో, రైతులు ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వాల్సిన అవసరం లేదని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రైతుల నుండి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. అకాల వర్షం వల్ల ధాన్యం తడిచిపోకుండా తక్షణమే కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని తరలించాలని అధికారులను ఆదేశించారు.. బుధవారం జిల్లాలోని, నార్కెట్పల్లి మండలం, శాపల్లి శివారులో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఇక్కడ లారీల సమస్య వల్ల ధాన్యం తరలించకపోవడంతో, మంగళవారం రాత్రి కురిసిన వర్షం వల్ల ధాన్యం తడిచిందని తెలుసుకొని కేంద్రంలోని ధాన్యాన్ని పరిశీలించారు.. కొనుగోలు కేంద్రానికి లారీలు ఈ వారంలో ఎప్పుడు వచ్చాయని..? ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ నెల రెండు, ఐదో తేదీలలో లారీలు వచ్చాయని నిర్వాహకులు తెలుపగా, ఈ నెల 2న, తిరిగి 5న కేంద్రం నుండి లారీలు ధాన్యాన్ని తరలించగా, ఆ వివరాలు రికార్డులో పొందుపరచకపోవడంపై నిర్వాహకులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ లారీలు వస్తున్నాయని, లారీల సంఖ్య పెంచాలని రైతులు కోరగా, బుధవారం నుండి ప్రతి రోజు రెండు లారీలు కేంద్రం నుండి ధాన్యాన్ని తరలించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. రైతులు ప్రతి బస్తాకు నాలుగు రూపాయలు చొప్పున లారీలో తరలించే ముందు తీసుకుంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఎవరు కూడా ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఒకవేళ అలా ఎవరైనా, డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. తహసిల్దారు తన ఫోన్ నెంబర్ ను సెంటర్ ఇన్చార్జ్ కి ఇవ్వాలని, ఏవైనా సమస్యలు వస్తే రైతులు, నిర్వాహకులు తహసిల్దార్ కు ఫోన్ ద్వారా తెలియజేయాలని చెప్పారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యం తేమను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీలకు పంపించాలని, మొత్తం కుప్పలన్నీ ఒకేసారి పంపించాలన్న ఉద్దేశ్యంతో ఆగకుండా, ఒక లారీలో ఎంతవరకు ధాన్యం పంపడానికి అవకాశం ఉంటే అంతవరకు పంపించాలని, మిగిలిన ధాన్యాన్ని తర్వాత లారీలో పంపించాలని చెప్పారు. రికార్డులు సరిగ్గా నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్, తహసిల్దార్ వెంకటేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

# పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థిని కలను నెరవేర్చిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## విద్యార్థిని ప్రసన్నను తన సొంత ఖర్చులతో ఫ్లైట్లో విశాఖపట్నం పంపిస్తానని హామీ.

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** బాలిక సాధికారతను సాధించే దిశగా, జిల్లాలోని బాలికలను చదువు వైపు ప్రోత్సహిస్తూ, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ గా, నల్గొండ జిల్లాలో బాధ్యతలు చేపట్టినప్పటి నుండి జిల్లాలోని పలు పాఠశాలలను, ముఖ్యంగా కేజీబీవీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన విషయం అందరికి తెలిసిందే. అయితే జిల్లా కలెక్టర్ కేజిబివిల సందర్శన సందర్భంగా, విద్యార్థినిలు అత్యధిక మార్కులు సాధించే విధంగా పలు రకాలుగా కలెక్టర్ వారిని ప్రోత్సహించారు. వారి విషయ పరిజ్ఞానాన్ని, వారి ప్రతిభను,అన్ని విషయాలపై విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడి పరీక్షించడమే కాకుండా, ఆయా సబ్జెక్టులలో రాణించి మంచి మార్కులు తెచ్చుకునేలా వారు మోటివేట్ చేసేవారు.. ఇందులో భాగంగానే కనగల్ కేజీబీవీని సందర్శించిన సమయంలో, ఈ సంవత్సరం పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించే కేజీబీవీ విద్యార్థినిలను, తన సొంత ఖర్చులతో ఫ్లైట్లో పంపిస్తానని విద్యార్థినీలకు మాట ఇవ్వడమే కాకుండా కాగితంపై రాసి ఇచ్చారు.. ఈ నేపథ్యంలో మాడుగులపల్లి కేజీబీవి విద్యార్థిని పుట్ల ప్రసన్న పదవ తరగతిలో 600 మార్కులకు గాను 563 మార్కులు సాధించి, కెజిబివిలో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది.. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తన సొంత ఖర్చులతో విద్యార్థిని ప్రసన్నను, మాడుగులపల్లి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కే.సునీతలను



ఈ నెల 17న విశాఖపట్నం పంపించనున్నారు. ఈనెల 19 వరకు వీరు విశాఖపట్టణంలో గడపనున్నారు.. ఫ్లైట్ చార్జీలతో పాటు, అక్కడ వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను జిల్లా కలెక్టర్ కల్పించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఫ్లైట్ టికెట్లను బుధవారం తన ఛాంబర్ లో విద్యార్థినికి అందజేశారు.. ఆడపిల్లలను చదువుకోమని ప్రోత్సహించడమే కాకుండా, సొంత ఖర్చుతో ఫ్లైట్ ఎక్కించి విశాఖపట్నం పంపిస్తున్నందుకుగాను విద్యార్థిని ప్రసన్న, కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కే. సునీతలు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# భూ భారతితో రైతులకు న్యాయం -కలెక్టర్ ఇలా త్రిపాఠి

## సాదా బైనమా, పిఓటి వంటి సమస్యల పరిష్కారానికి వెసులుబాటు

నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):- రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంలో సాదా బైనమా, పిఓటి వంటి సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించిందని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ మండలం నకిరేకల్ గ్రామాలలో నిర్వహిస్తున్న, రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు ఇవ్వాలని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గత నెల భూ భారతి చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా, అన్ని జిల్లాలలో అవగాహన సదస్సులను నిర్వహించిన విషయం తెలిసిందే.. భూముల సమస్యలపై గతంలో నిర్వహించిన 4 పైలెట్ మండలాలు మినహాయించి, ప్రస్తుతం 28 జిల్లాలలో ఒక పైలెట్ మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ఆదేశించారు.. ఇందులో భాగంగా ఈ నెల 5 నుండి తిరిగి జిల్లాకు ఒక పైలట్ మండలంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి, అక్కడి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నారు.. నల్గొండ జిల్లాకు సంబంధించి, నకిరేకల్ మండలాన్ని పైలట్ మండలంగా తీసుకోగా, ఈ నెల 5 నుండి ఆ మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు.. బుధవారం నకిరేకల్ మండలం చందనపల్లిలో నిర్వహించిన



రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.. ముందుగా మండల తహసిల్దార్ జమీర్ మాట్లాడుతూ, గ్రామంలో ఇప్పటివరకు 46 దరఖాస్తులు వచ్చాయని చెప్పగా, ఏ తరహా కేసులు వచ్చాయని జిల్లా కలెక్టర్ అడిగారు. పిఓటి, సాదా బైనామాకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు..అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ వచ్చిన తర్వాత అసైన్మెంట్ భూములకు ఎలాంటి పట్టాలు ఇవ్వలేదని, అయితే అసైన్మెంట్ భూములను అమ్మడం కొనడం చేయకూడదని, 2017కు ముందు ఏదైనా లావాదేవీలు జరిగినట్లయితే, అలాంటి వాటికి దరఖాస్తులు సమర్పిస్తే పరిశీలించడం జరుగుతుందని, రైతు తప్పనిసరిగా మొఖా మీద ఉండి సరైన ఆధారాలు ఉండాలని తెలిపారు. 2017 తర్వాత ఏవైనా లావాదేవీలు జరిగినట్లు ఉంటే అలాంటి వాటిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయదని స్పష్టం చేశారు. సాదా బైనమాకు సంబంధించి సుప్రీంకోర్టులో కేసు ఉండడం వల్ల అలాంటి వాటిని పరిష్కరించేందుకు సమయం పడుతుందని చెప్పారు. ఇలాంటి వాటికి కూడా భూ భారతిలో పరిష్కరించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని, ఆర్డీవో కార్యాలయంలో వీటిని రెగ్యులరైజ్ చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు.. గ్రామంలో 75 సర్వే నెంబర్ లో ఆదనపు భూమి విషయాన్ని, గతంలో అసైన్మెంట్ ఇచ్చిన భూములు ఇతరుల పేర్లపై ఉన్న విషయాలను గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటికి సంబంధించి పూర్తి వివరాలను ఆధారాలతో సహా పరిశీలించిన తర్వాత సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సర్వేయర్ల కొరత కారణంగా భూములకు సంబంధించి సర్వే విషయంలో అనేక వివాదాలు ఉన్నాయని, ప్రభుత్వం లైసెన్స్ సర్వేలను ఇస్తున్నందున సర్వే సమస్యలు తీరిపోతాయని కలెక్టర్ తెలిపారు. నకిరేకల్ మండలాన్ని పైలట్ కింద తీసుకొని భూ భారతిలో సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతున్నదని, అందువల్ల సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె రైతులను కోరారు..ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, తదితరులు రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు.



# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనం చెరువు సమీపంలో విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించబడిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద స్వామివారి 332వ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొనీ స్వామివారి దర్శనంతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో వీర బ్రహ్మంగారి కమిటీ చైర్మన్ బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి, విగ్రహదాత నరేందర్ చారి, రాగి ఫణి అశోక్ చారి, రాపల్లి కృష్ణమాచారి, ఫిరంగి స్వర్ణ చారి, ఈశ్వరోజు వేణు చారి వల్లోజు బ్రహ్మాచారి, దయానంద చారి, దంతోజు ప్రభాకర్ చారి, చంద్రశేఖర్ చారి, శివకుమార్ చారి, భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ కరెన్సీ ముఠా అరెస్ట్

**కరీంనగర్,(క్రైమ్ మిర్రర్):** నకిలీ కరెన్సీతో ప్రజలను దోచుకుంటు-న్న ముఠాను తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఐదుగురు ముఠా సభ్యులను వెల్గటూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నల్ల రంగు పేపర్ ని రసాయనంలో పెట్టి అచ్చు ఒరిజినల్ నోట్లగా మార్చేసి ప్రజలకు అంటగడుతున్నారు. నిందితులు ఊర్లలోకి వెళ్లి.. అమాయకుల దగ్గరి నుంచి అసలు నోట్లు- తీసుకుని నకిలీ నోట్లు ఇస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే అసలు నోట్లు- రూ.7 లక్షల విలువ చేసే నోట్లు తీసుకుని.. నకిలీ 32 లక్షల రూపాయల నోట్లు- ఇస్తూ మోసం చేస్తున్న సమయంలో పోలీసులు పట్టుకున్నారు. కోటిలింగాల వద్ద నోట్లు మార్చుకోనుచుండగా పోలీసులు వీరిని అరెస్ట్ చేశారు. వీరి దగ్గరి నుంచి ఒక కారు, బైక్, ఐదు మొబైల్ ఫోన్లు, రూ.2,04000 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. 6 నలుపు రంగు నోట్లు-, ఐదు వందల నోటు-ను ముద్రించే బొమ్మ కరెన్సీని కూడా సీజ్ చేశారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

## సుహాస్‌కు రజతం.. ఖేలో ఇండియా యూత్ గేమ్స్



హైదరాబాద్: గయా(బీహార్) వేదికగా జరుగుతున్న ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ పతక జోరు కొనసాగుతున్నది. బుధవారం జరిగిన పురుషుల 50మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ పోటీలో రాష్ట్ర యువ స్విమ్మర్ మైలారి సుహాస్ ప్రీతమ్ 27:68సెకన్ల టైమింగ్‌తో రెండో స్థానంలో నిలిచి రజత పతకం కైవసం చేసుకున్నాడు. ఇదే విభాగంలో అర్జున్‌సింగ్(హర్యానా), వేదాంత్‌చంద్ర(ఉత్తర్‌ప్రదేశ్) వరుసగా స్వర్ణ, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. మహిళల 400మీటర్ల వ్యక్తిగత మెడ్లె ఈవెంట్‌లో శ్రీనిత్య సాగి 5:20:81సెకన్ల టైమింగ్‌తో కాంస్యం దక్కించుకుంది. మరోవైపు 200మీటర్ల సైక్లింగ్ స్ప్రింట్ ఈవెంట్‌లో తనీశ్‌కుమార్ కాంస్యం ఖాతాలో వేసుకున్నాడు.

# కేకేఆర్ ఖేల్ ఖతం..




కోల్‌కతా : ఐపీఎల్ ప్లేఆఫ్స్ రేసు మరింత రసవత్తరంగా మారింది. మ్యాచ్ మ్యాచ్‌కు సమీకరణాలు మారుతూనే ఉన్నాయి. గెలిస్తే గానీ రేసులో నిలువలేని పరిస్థితుల్లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) సత్తాచాటడంలో విఫలమైంది. ఫలితంగా ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. సొంత ఇలాఖాలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్‌పై చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) 2 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఇప్పటికే రేసు నుంచి నిష్క్రమించిన సీఎస్‌కే వెళుతూ..వెళుతూ కోల్‌కతా అవకాశాలకు ఘోరంగా గండికొట్టింది. ఆడుతున్నది చెన్నై చెపాక్‌లోనా అన్నట్లు ఈడెన్ గార్డెన్స్ పసుపు రంగు జెర్సీలతో కొత్త రంగు పులుముకున్నది. లీగ్‌లో ఇప్పటి వరకు 12 మ్యాచ్‌లాడిన కేకేఆర్ ఐదింటిలో గెలిచి, ఆరింటిలో ఓడి ప్రస్తుతం 6వ స్థానంలో కొనసాగుతున్నది. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా..మిగతా జట్ల గెలుపు, ఓటములపై కేకేఆర్ ప్లేఆఫ్స్ అవకాశాలు ఆధారపడి ఉంటాయి. ఇక చెన్నై విషయానికొస్తే 2018 తర్వాత 180కి పైగా పరుగుల లక్ష్యాన్ని తొలిసారి ఛేదించిన చెన్నై%ౌ%ఈ సీజన్‌లో మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. మ్యాచ్ విషయానికొస్తే తొలుత నూర్ అహ్మద్(4/31) ధాటికి కోల్‌కతా 20 ఓవర్లలో 179/6 స్కోరు చేసింది. కెప్టెన్ రహానే(33 బంతుల్లో 48, 4ఫోర్లు, 2సిక్స్‌లు), రస్సెల్(21 బంతుల్లో 38, 4ఫోర్లు, 3సిక్స్‌లు), మనీశ్‌పాండే(36 నాటౌట్) రాణించారు. ఆ తర్వాత ఛేదనకు దిగిన చెన్నై 19.4 ఓవర్లలో 183/8 స్కోరు చేసింది. బ్రెవిస్(25 బంతుల్లో 52, 4ఫోర్లు, 4సిక్స్‌లు) సుడిగాలి అర్ధసెంచరీతో చెలరేగగా, శివమ్ దూబే(45) విలువ చాటుకున్నాడు. వైభవ్ అరోరా(3/48)మూడు వికెట్లు తీయగా, రానా(2/43), వరుణ్(2/18) రెండేసి వికెట్లు ఖాతాలో వేసుకున్నారు.

**నూర్ కమాల్ :** టాస్ గెలిచిన కోల్‌కతా..బ్యాటింగ్ ఎంచుకుంది. సొంతగడ్డపై పడుతూ లేస్తూ సాగుతున్న కేకేఆర్‌కు మెరుగైన శుభారంభం దక్కలేదు. రెహ్మనుల్లా గుర్బాజ్(11) మరోమారు విఫలం కాగా, సునీల్ నరైన్(26), రహానే(48) ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. వీరిద్దరు కలిసి చెన్నై బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ బౌండరీలతో ఆకట్టుకున్నారు. అశ్విన్ వేసిన ఐదో ఓవర్‌లో నరైన్ రెండు ఫోర్లకు తోడు సిక్స్‌తో చెలరేగడంతో 14 పరుగులు వచ్చాయి. మరో ఎండ్‌లో కంబోజ్‌ను లక్ష్యంగా చేసుకుంటూ రహానే 6, 4 కొట్టడంతో పవర్‌ప్లే ముగిసే సరికి కేకేఆర్ 67/1 స్కోరు చేసింది. అయితే స్పిన్నర్ నూర్ అహ్మద్ రంగప్రవేశంతో సీన్ పూర్తిగా మారిపోయింది. ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో నూర్ అహ్మద్..నరైన్‌తో పాటు రఘువంశీ(1)ని ఔట్ చేసి కోల్‌కతాను కష్టాల్లోకి నెట్టాడు. ఇక్కణ్నుంచి కోల్‌కతా ఇన్నింగ్స్ నెమ్మదించింది. ఇదే అదునుగా రహానే కూడా ఔట్ కావడంతో కోల్‌కతాను మరింత దెబ్బతీసింది. రస్సెల్..తనదైన శైలిలో బ్యాటు ఝుళిపించడంతో మళ్లీ గాడిలో పడింది. ఇక ఫర్వాలేదనుకుంటున్న తరుణంలో నూర్ అహ్మద్..రస్సెల్‌ను ఔట్ చేసి చెన్నై శిబిరంలో ఆనందం నింపాడు. భారీ షాట్లు ఆడుతాడనుకున్న రింకూసింగ్(9) కూడా నూర్‌కు వికెట్ ఇచ్చుకున్నాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా..మనీశ్ పాండే విలువైన ఇన్నింగ్స్‌తో కోల్‌కతాకు పోరాడే స్కోరు దక్కింది.

**బ్రెవిస్ ధనాధన్ :** లక్ష్యఛేదనలో చెన్నై ఓపెనర్లు అయూశ్ మాత్రె(0), డెవాన్ కాన్వే(0) సున్నాలు చుట్టారు. దీంతో 25 పరుగులకే చెన్నై ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. అరంగేట్రం కుర్రాడు ఉర్విల్ పటేల్(11 బంతుల్లో 31, ఫోర్, 4సిక్స్‌లు) ఉరుములా విరుచుకుపడ్డాడు. ఆడుతున్నది తొలి మ్యాచ్ అయినా వెరవకుండా కోల్‌కతా బౌలర్లను చితక్కొట్టాడు. భారీ షాట్ ఆడే క్రమంలో రానా బౌలింగ్‌లో మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. అశ్విన్(8) ఇలా వచ్చి అలా వెళ్లాడు. దీంతో చెన్నై ఓటమి ఇక ఖాయమనుకుంటున్న తరుణంలో బ్రెవిస్ ధనాధాన్ ఇన్నింగ్స్‌తో దుమ్మురేపాడు. అరోరా వేసిన 11వ ఓవర్‌లో బ్రెవిస్ మూడు సిక్స్‌లు, మూడు ఫోర్లతో 22 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. దీంతో సమీకరణం మొత్తం మారిపోయింది. బ్రెవిస్ ఔటైనా..దూబే కీలక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఆఖర్లో కెప్టెన్ ధోనీ(17 నాటౌట్) ఫినిషర్ పాత్ర పోషించాడు.



# టెస్టు క్రికెట్‌కు రోహిత్ గుడ్‌బై

## రిటైర్మెంట్ ప్రకటించిన భారత కెప్టెన్

## వన్డేల్లో కొనసాగుతానని స్పష్టీకరణ

న్యూఢిల్లీ: దాదాపు నాలుగు నెలల క్రితం రోహిత్ సిడ్నీ టెస్టు నుంచి తనంతట తాను తప్పుకున్నప్పుడే అంతా అతని కెరీర్ ముగిసిందని భావించారు. పేలవమైన ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న అతను వచ్చే జూన్‌లో ఇంగ్లండ్ పర్యటనకు వెళతాడా లేదా అనే సందేహాలు అప్పుడే వినిపించాయి. అయితే క్రికెట్‌లో వేగంగా అంతా మారిపోతుందని, రాబోయే కొన్ని నెలల్లో తాను పరుగులు సాధిస్తానంటూ రిటైర్మెంట్ వార్తలను 38 ఏళ్ల రోహిత్ కొట్టిపారేశాడు. ఇటీవల ఇంగ్లండ్ టూర్ కోసం కుదించిన 30 మంది జాబితాలో అతని పేరు కూడా ఉందని తేలడంతో ఇంగ్లండ్‌కు వెళ్లడం ఖాయమనిపించింది.

అయితే ఇప్పుడు అతని రిటైర్మెంట్ ప్రకటన వచ్చి%శీ%ది. మరికొద్ది రోజుల్లో ఇంగ్లండ్‌తో సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించనున్న నేపథ్యంలో తన టెస్టు కెరీర్ గురించి ఉన్న సందేహాలపై స్పష్టత వచ్చేలా అతను నిర్ణయం తీసుకున్నాడు. గత ఏడాది టి20 వరల్డ్ కప్‌లో సారథిగా భారత్‌ను విజేతగా నిలిపిన అనంతరం ఆ ఫార్మాట్ నుంచి తప్పుకున్న రోహిత్ ఇప్పుడు టెస్టులకు దూరమయ్యాడు. ఇకపై తనకు బాగా కలిసొచ్చిన, ఇష్టమైన వన్డే ఫార్మాట్‌లో మాత్రం కొనసాగనున్నాడు.

**కారణాలు స్పష్టం...**

రోహిత్ శర్మపై నిర్ణయానికి సంబంధించి మంగళవారం సెలక్టర్లు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. చాంపియన్స్ ట్రోఫీలో జట్టును గెలిపించడంతో రోహిత్‌కు నాయకుడిగా తిరుగు లేదు. అయితే వన్డే ఫామ్‌ను టెస్టులకు అన్వయించరాదని సెలక్టర్లు భావించారు. ముందుగా అతని కెప్టెన్సీపై చర్చ జరిగింది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చూస్తే మరొకరికి నాయకత్వ బాధ్యతలు ఇవ్వడం మేలని అనుకున్నారు. కెప్టెన్‌గా కాదంటే బ్యాటర్ కోణంలో చూస్తే టెస్టుల్లో అతని ఫామ్ చాలా పేలవంగా ఉంది.

సిడ్నీ తరహాలోనే తుది జట్టులో స్థానం దక్కడం కూడా కష్టం. ఇలాంటప్పుడు విఫల బ్యాటర్‌ను కెప్టెన్ కాబట్టి తుది జట్టులోకి తీసుకోవడంలో అర్థం లేదని భావించిన సెలక్టర్లు రోహిత్‌కు ఈ విషయాన్ని స్పష్టం చేశారు. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో సిరీస్ నుంచి రోహిత్ బ్యాటింగ్ వైఫల్యం కొనసాగింది.

2 టెస్టుల్లో కలిపి 42 రన్స్ చేసిన అతను... న్యూజిలాండ్‌పై 3 టెస్టుల్లో కలిపి కేవలం 91 పరుగులు చేయడమే కాకుండా చరిత్రలో తొలిసారి కివీస్ చేతిలో భారత్ 0%-%3తో సిరీస్ కోల్పోయింది. ఆపై ఆసీస్‌తో తొలి టెస్టు ఆడని రోహిత్ తర్వాతి 3 టెస్టుల్లో కలిపి 31 పరుగులే చేశాడు. పేలవ ఫామ్‌తో చివరి టెస్టు నుంచి తనే తప్పుకున్నాడు.

**రోహిత్ టెస్టు కెరీర్ గణాంకాలు**

ఆడిన టెస్టులు: 67 ఆడిన ఇన్నింగ్స్: 116
చేసిన పరుగులు: 4301 సగటు: 40.57
అత్యధిక స్కోరు: 212 సెంచరీలు: 12
అర్ధ సెంచరీలు: 18 ఫోర్లు: 473 సిక్స్‌లు: 88 పట్టిన క్యాచ్‌లు: 88 తీసిన వికెట్లు: 2

**అప్పుడప్పుడు కొన్ని 'హిట్స్'**

వన్డేల్లో రోహిత్ శర్మ పేరిట అసాధారణ రికార్డులు ఉన్నాయి... టి20ల్లో రెండు వరల్డ్ కప్ విజయాల్లో భాగం... కెప్టెన్‌గా రెండు ఐసీసీ టోర్నీలు నెగ్గిన ఘనత... కానీ వీటితో పోలిస్తే అతని టెస్టు కెరీర్ అంత ఘనంగా కనిపించదు. అక్కడక్కడ కొన్ని గుర్తుంచుకునే ప్రదర్శనలు వచ్చినా ఈ ఫార్మాట్‌లో రోహిత్ ఎప్పుడూ తనదైన ముద్ర వేయలేకపోయాడు. సరిగ్గా చెప్పాలంటే అతని టెస్టు కెరీర్ ఎప్పుడూ నిలకడ లేకుండా పడుతూ లేస్తూనే సాగింది.


GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595




# ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా సైనిక దాడి

## పౌరులను, సైనిక శిబిరాలను టార్గెట్ చేయలేదు

## విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ

## తొలిసారి మీడియా సమావేశంలో నారీ శక్తి





న్యూఢిల్లీ, మే 7: భవిష్యత్తులో ఉగ్రదాడులు జరగకుండా అడ్డుకునే లక్ష్యంతోనే పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను భారత రక్షణ దళాలు కూల్చివేశాయని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకున్న కొన్ని గంటలకే విలేకరుల సమావేశంలో కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తో కలసి మాట్లాడిన ఆయన తన భూభాగంపైన ఉన్న ఉగ్రవాద స్థావరాలపై చర్యలు తీసుకునే ఉద్దేశం పాకిస్థాన్‌లో కనిపించని కారణంగానే పహల్గాం ఉగ్రదాడికి బాధ్యులైన వారిని శిక్షించాల్సిన అవసరం ఉందని భారత్ నిర్ణయించిందని చెప్పారు. నిఘా వర్గాల నుంచి అత్యంత కచ్చిత సమాచారంతోనే ఉగ్రవాద స్థావరాలపై భారత సేన దాడులు జరిపినట్లు తెలిపారు. కేవలం ఉగ్ర స్థావరాలపైనే దాడి జరిగిందని, పౌరులు, సైనిక శిబిరాలను లక్ష్యంగా చేసుకోలేదని స్పష్టం చేశారు. పాక్ సైన్యం మద్దతు గల ఉగ్ర శిబిరాలను సమూలంగా నాశనం చేస్తామని చెప్పారు.

**కశ్మీరును దెబ్బతీసేందుకే..**

జమ్ము కశ్మీరులో సాధారణ పరిస్థితులు నెలకొంటున్న వేళ దాన్ని దెబ్బతీసే ఉద్దేశంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగిందని మిస్రీ తెలిపారు. గత ఏడాది కశ్మీరు లోయను రికార్డు స్థాయిలో 2.30 కోట్ల మంది పర్యాటకులు సందర్శించారని, పర్యాటకమే ప్రధాన ఆదాయంగా ఉన్న కశ్మీరును ఆర్థికంగా దెబ్బతీసే ఉద్దేశంతో ఈ దాడి జరిగిందని ఆయన అన్నారు.


**మహిళా అధికారుల వివరణ**

సైన్యానికి చెందిన సిగ్నల్స్ కోర్‌కు చెందిన కర్నల్ సోఫియా ఖురేషి, వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్ పైలట్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఆపరేషన్ సింధూర్‌లో గురిపెట్టిన ఉగ్ర స్థావరాల పేర్లు, వివరాలను విలేకరులకు వివరించారు. సోఫియా ఖురేషి హిందీలో మాట్లాడగా వ్యోమికా సింగ్ ఇంగ్లిష్‌లో వివరాలు వెల్లడించారు. మే 6-7 తేదీ మధ్య రాత్రి ఒంటి గంట నుంచి 1.30 గంటల వరకు భారతీయ సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్ నిర్వహించినట్లు కర్నల్ ఖురేషి తెలిపారు. ఏప్రిల్ 22న అమానుష పహల్గాం ఉగ్ర దాడి మృతులకు, వారి కుటుంబాలకు న్యాయం చేసేందుకు ఈ ఆపరేషన్ చేట్టినట్లు ఆమె వెల్లడించారు.

స్క్రీన్‌పై కొన్ని దృశ్యాలు కనిపిస్తుండగా దాడి చేసిన ఉగ్రస్థావరాల వివరాలను ఆమె వివరించారు. ఈ ఆపరేషన్‌లో 9 ఉగ్ర శిబిరాలను లక్ష్యంగా చేసుకుని ధ్వంసం చేసినట్లు ఖురేషి తెలిపారు. గడచిన మూడు దశాబ్దాలలో పాకిస్థాన్‌లో నియామకం, శిక్షణ, లాంచ్ ప్యాడ్లతోసహా ఉగ్రవాదులకు సంబంధించిన మౌలిక సదుపాయాల నిర్మాణం జరిగిందని ఆమె చెప్పారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ కచ్చితత్వంతో కూడిన సామర్థ్యాలతో ఉగ్ర శిబిరాలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఎంపిక చేసిన మందుగుండుతో అధునాతన టెక్నాలజీతో కూడిన ఆయుధాలను ఉగ్ర శిబిరాలపై ప్రయోగించడం జరిగిందని ఆమె వివరించారు. ప్రతి టార్గెట్ లక్ష్యం ఒక నిర్దిష్టమైన భవనాన్ని లేదా భవనాల సముదాయాన్ని ధ్వంసం చేయడమని ఆమె తెలిపారు.

## సెలవుల్లో ఉన్న సిబ్బందిని తక్షణం వెనక్కి రప్పించండి

**పారా మిలిటరీ బలగాల అధిపతులకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆదేశాలు**



దిల్లీ: సెలవుల్లో ఉన్న సిబ్బందిని తక్షణం వెనక్కి రప్పించాలని పారా మిలిటరీ బలగాల అధినేతలకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో బుధవారం ఆయన పాక్, నేపాల్ దేశాలతో సరిహద్దులున్న రాష్ట్రాల సీఎంలు, డీజీపీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. ఇందులో జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల సీఎంలు, డీజీపీలు పాల్గొన్నారు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్లూ హాజరయ్యారు. దేశంలోని అంతర్గత భద్రతను షా సమీక్షించారు. భద్రతా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాలకు సూచించారు. సామాజిక, ఇతర ప్రచార మాధ్యమాల్లో విద్రోహ శక్తులు చేసే తప్పుడు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రాలకు తెలిపారు.

## పాక్ గడ్డపై బాంబుల వర్షం


### ఉగ్రస్థావరాలు క్ష్యంగా దాడులు

### కనీసం వందకు పైగానే ఉగ్రవాదుల హతం

### వివరాలు వెల్లడించిన ఆర్మీ అధికారులు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** భారత ఉద్ద విమానాలు మరోమారు గర్జించాయి. పాక్ భూభాగంలోని ఉగ్రమూకలు లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. అర్ధరాత్రి వేళ మన విమానాలు దాయాది ఆక్రమణలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్ సహా పాక్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలను వైమానికదధలం ధ్వంసం చేసింది. కేవలం అరగంటలోనే ఈ తొమ్మిది స్థావరాలు భస్మీపటలం అయ్యాయి. ఈ విశేషాలను కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ప్రత్యేకంగా విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసినట్లు- తెలిపారు. ఈసందర్భంగా కోట్లీలోని గుల్పూర్ టెర్రర్ క్యాంప్‌పై ఎలా దాడి చేశామనేది సోఫియా ఖురేషి వీడియో ప్రదర్శించారు. ఇక్కడే గతంలో 'పూంచ్' దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు శిక్షణ తీసుకున్నారంటూ పేర్కొన్నారు. అర్ధరాత్రి 1.05 నుంచి 1.30 గంటల వరకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. దాదాపు 25 నిమిషాల పాటు సాగింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని పేర్కొన్నారు.

# ఆ 9 లక్ష్యాలు ఇవే..




## పక్కాగా ఎంపిక.. సవాలుగా మారిన వైనం

**ఆపరేషన్ సిందూర్ కోసం ఎంపిక చేసిన 9 లక్ష్యాలను పక్కాగా సేకరించిన నిఘా సమాచారం ఆధారంగా సైన్యం నిర్ణయించుకుంది. ఇవన్నీ ఆరోగ్య కేంద్రాలు తదితర ముసుగుల్లో నడుస్తున్నాయి. వీటిని కచ్చితంగా గుర్తించడం మన నిఘా వర్గాలకు సవాలుగా నిలిచింది. ఈ ఉగ్ర కేంద్రాలు, శిబిరాలను బయటి ప్రపంచం దృష్టి నుంచి దాచి ఉంచేందుకు పాక్ ప్రభుత్వం, సైన్యం అన్ని రకాల జాగ్రత్తలూ తీసుకుంటాయి. ఇందుకోసం ఎప్పటికప్పుడు వాటి గుర్తింపులు మార్చడం వంటి పనులు చేస్తుంటాయి.**

**పాకిస్తాన్ భూభాగంలో ఉన్నవి (4)**

1: మర్కజ్ సుభాన్

జైషే మహ్మద్ ప్రధాన స్థావరం. అంతర్జాతీయ సరిహద్దులకు 100 కి.మీ. దూరంలో పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలో బహావల్‌పూర్ సమీపంలో నరోవల్ జిల్లా తెహ్రా కలాన్ గ్రామంలో ఉంది. ఉగ్రవాదుల చేరిక, శిక్షణ వంటివి ఇక్కడ జరుగుతాయి. జైషే చీఫ్ మసూద్ అజర్ ఇక్కడినుంచే కార్యకలాపాలు సాగిస్తుంటాడు. భద్రతా దళాలకు చిక్కిన అతన్ని 1999లో జైషే ఉగ్రవాదులు ప్రయాణికుల విమానాన్ని హైజాక్ చేసి విడిపించుకున్నారు. అజర్, అతని సోదరుడు అబ్దుల్ రవూఫ్ అస్గర్ తదితర అగ్ర నేతల నివాసాలు తదితరాలూ ఇక్కడే ఉన్నాయి. ప్రస్తుతం ఇది అస్గర్ కనుసన్నల్లో నడుస్తోంది.

న రి వా ద్దు ల గుండా ముష్కరులు చొరబడేందుకు అనువైన ప్రాంతాలను ఇక్కడినుంచే గుర్తించడం, అక్కడ గుట్టుచప్పుడు కాకుండా సొరంగాలు తవ్వడం జేషేకు నిత్యకృత్యం. అంతేగాక డ్రోన్ల ద్వారా ఉగ్రవాదులకు ఆయుధాలు, డ్రగ్స్ వంటివి పంపే లాంచ్‌ప్యాడ్ కూడా ఇదే. 2000లో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీపై దాడి, 2001లో పార్లమెంటుపై దాడి మొదలుకుని 2019లో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లను పొట్టన పెట్టుకున్న పుల్వామా దాడుల దాకా ప్లానింగ్ జరిగిందిక్కడే.

**2: మర్కజ్ తొయిబా**

'టెర్రర్ ఫ్యాక్టరీ'గా పేరు పొందింది! నియంత్రణ రేఖకు 30 కి.మీ. దూరంలో లాహర్ సమీపంలో మురిద్కేలో ఉంది. ఇది హాఫీజ్ సయీద్ నేతత్వంలో పని చేసే లష్కరే తొయిబా ప్రధాన కేంద్రం. దానికి ఆయువుపట్టు కూడా. 1990లో ఉనికిలోకి వచ్చింది. నిత్యం కనీసం 1,000 మంది రిక్రూట్లకు ఇక్కడ 2 వారాల ప్రాథమిక కోర్సు నడుస్తుంటుంది. అందులో భాగంగా శారీరక, మతోన్మాద శిక్షణ ఇస్తారు. ముంబై ఉగ్ర దాడుల కుట్ర పురుడు పోసుకుంది ఇక్కడే. వాటికి పాల్పడ్డ కసబ్ బృందానికి దౌరా%-%ఎ%-%నిబ్బత్ (నిఘా) సంబంధిత శిక్షణ ఇక్కడే ఇచ్చారు. ముంబై దాడుల సూత్రధారులు డేవిడ్ హెడ్లీ, తహవ్వుర్ రాణా కూడా ఇక్కడ శిక్షణ పొందారు. ఇక్కడ 'అతిథి గృహం'నిర్మాణానికి అప్పటి అల్‌కాయిదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్ రూ.10 లక్షలిచ్చాడు. జమ్మూ కశ్మీర్‌తో పాటు హైదరాబాద్, బెంగళూరు తదితర చోట్ల బాంబు పేలుళ్ల లష్కరే పనే.

**3: సర్జాల్**

అంతర్జాతీయ సరిహద్దుకు దాదాపు 6 కి.మీ. దూరంలో సియాల్‌కోట్‌లో ఉంది. గత మార్చిలో నలుగురు జమ్మూ కశ్మీర్ పోలీసు సిబ్బందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులు శిక్షణ పొందింది ఇక్కడే.

**4: మెహమూనా జోయా**

అంతర్జాతీయ సరిహద్దుకు దాదాపు 12 కి.మీ. దూరంలో సియాల్‌కోట్ సమీపంలో ఉంది. హిజ్బుల్‌కు కీలక శిక్షణ కేంద్రం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముసుగులో పని చేస్తోంది. జమ్మూలోని కథువా ప్రాంతంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషించే కార్యకలాపాలకు ఇది కంట్రోల్ సెంటర్‌గా వ్యవహరిస్తోంది. పఠాన్‌కోట్ వైమానిక బేస్‌పై దాడుల వంటివాటికి ఇక్కడినుంచే వ్యూహరచన జరిగింది. జమ్మూ నగరంలో పలు ఉగ్ర దాడులకు కారకుడైన ఇర్ఫాన్ టండా ఈ కేంద్రానికి సారథి.

పీఓకేలో ఉన్నవి (5)

**5: అహ్లే హదీత్ (బర్నాలా) క్యాంప్**

నియంత్రణ రేఖకు 9 కి.మీ. దూరంలో భీంబర్ వద్ద ఉంది. ఆయుధాల వాడకంతో పాటు అత్యాధునిక పేలుడు పదార్థాల (ఐఈడీ) తయారీలో ఇక్కడ శిక్షణ ఇస్తారు. 150 మంది దాకా ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వగలదు.

**6: మర్కజ్ తొయిబా**

లష్కరే తొయిబా ముఖ్య కేంద్రాల్లో ఒకటి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముజఫరాబాద్‌లో నియంత్రణ రేఖకు 30 కి.మీ. దూరంలో తాంగ్‌దార్ సెక్టర్లో ఉంది. కీలక ఉగ్ర శిక్షణకు ఇదది కేంద్రం. ముంబైపై 26/11 దాడులకు తెగబడ్డ అజ్మల్ కసబ్ ఉగ్రవాద బృందం పూర్తిస్థాయి శిక్షణ పొందింది ఇక్కడే. ఇది 2000లో పుట్టుకొచ్చింది. పాక్ సైనిక, ఐఎస్ఐ అధికారులు ఇక్కడికి నిత్యం వస్తూ పోతూ ఉంటారు. ఏకకాలంలో 250 మందికి పైగా ఉగ్రవాదులు ఉండేందుకు ఇక్కడ అన్ని వసతులూ ఉన్నాయి. ఇక్కడినుంచి వారు ప్రధానంగా ఉత్తర కశ్మీర్‌లోకి చొరబడుతుంటారు. కొత్తగా చేర్చుకున్న వారికి మత, ఉగ్రవాద శిక్షణ కూడా ఇక్కడ అందుతుంది. పహల్గాంలో ఉగ్రవాదులపై దాడులకు తెగబడింది ఇక్కడినుంచి చొరబడ్డ ఉగ్రవాదులే! 2024లో కశ్మీర్‌లోని సోన్‌మార్గ్, గుల్‌మార్గ్‌లో భద్రతా బలగాలు, పౌరులపై దాడులు కూడా వారి పనే.

**7: గుల్పూర్ క్యాంప్**

నియంత్రణ రేఖకు 30 కి.మీ. దూరంలో కోట్లిలో ఉంది. రాజౌరీ, పూంచ్ జిల్లాల్లో ఆపరేట్ చేసే లష్కరే ఉగ్రవాదులకు బేస్. పూంచ్ 2023 దాడులు, 2024లో యాత్రికులపై దాడులకు పాల్పడ్డ ఉగ్రవాదులు ఇక్కడే శిక్షణ పొందారు. ముంబై దాడుల సూత్రధారి జకీవుర్ రెహ్మాన్ లఖ్వీ ఈ శిబిరానికి తరచూ వచ్చి రిక్రూటీలకు మతోన్మాద ప్రసంగాలిచ్చేవాడు.

**8: అబ్బాస్ క్యాంప్**

నియంత్రణ రేఖకు 13 కి.మీ. దూరంలో కోట్లీలో ఉంది. లష్కరే ఆత్మాహుతి బాంబర్లకు ప్రధాన కేంద్రం. 150 మందికి పైగా ఉగ్రవాదులకు ఏకకాలంలో శిక్షణ ఇచ్చేందుకు వసతులున్నాయి. పూంచ్, రాజౌరీల్లో చొరబాట్లు, ఉగ్ర దాడులకు వ్యూహరచన మొత్తం ఇక్కడి నుంచే జరుగుతుంది. ఇక్కడి వ్యవహారాలు చూసేది క్వారీ జరార్. జేషే చీఫ్ మసూద్ సోదరుడైన అస్గర్‌కు సన్నిహితుడు.

**9: సయీద్నా బిలాల్ క్యాంప్**

జైషే ఉగ్ర శిబిరం. ముజఫరాబాద్‌లో ఉంది. తొలుత ఉగ్ర సామగ్రి నిల్వ కేంద్రం. తర్వాత ఆధునీకరించి ఉగ్రవాదులకు ఆయుధాలు, పేలుడు పదార్థాల వాడకం, అడవులు, ప్రతికూల పరిస్థితుల్లో సుదీర్ఘకాలం ఉండటం తదితరాల్లో శిక్షణ ఇచ్చే కేంద్రంగా మార్చారు.

# దొంగ చేతికి తాళాలు ఇచ్చారు..

### ఈ ఎమ్మెల్యే మాకొద్దు..కాలే యాదయ్యపై కన్నెర్ర చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

### దండం పెడతాం,కాళ్లు మొక్కుతాం భీమ్ భరత్ కు పదవి ఇవ్వండి

### ఆయనైతేనే కాంగ్రెస్ ను,కార్యకర్తలను కాపాడుకుంటాడు

### జై బాపు, జై భీమ్, జై సం విధాన్ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణుల ఆవేదన ఇది





చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):దొంగ చేతికి తాళం ఇవ్వడం అనే సామెతను మనం చాలా సార్లు వినే ఉంటాం కధా.చేవెళ్ల కాంగ్రెస్ పార్టీలో చేరిన కాలే యాదయ్య పరిస్థితి చూస్తే ఇక్కడ అదే నిజం అనిపిస్తోందని అంటున్నారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అధ్యక్షతన బుధవారం చేవెళ్లలో జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం చూడముచ్చటగా జరిగింది.5 మండలాల కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ...పదేళ్ల పాటు పార్టీని అంటిపెట్టుకుని ఉన్న కార్యకర్తలకు కాలే యాదయ్య పంగణామాలు పెడుతుండు.ఇన్నాళ్లు పార్టీ కోసం పడిన కష్టం,పడిన శ్రమకు కనీస విలువ లేకుండా పోయింది.కాలే యాదయ్య అనే దొంగను పార్టీలో చేర్చుకోవడమే కాకుండా..దొంగ చేతికే తాళాలు ఇవ్వడం పట్ల..ఈ ఎమ్మెల్యే మాకొద్దు అంటూ కాలే యాదయ్యపై కార్యకర్తలు భగ్గుమంటున్నారు.నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు కాలే యాదయ్య శాపంగా మారి కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్,బీజేపీ వాళ్లకు వరంగా మారిండన్నారు.దండం పెడతాం, కాళ్లు మొక్కుతాం భీమ్ భరత్ కు మంచి పదవిని వెంటనే ఇవ్వాలని ముఖ్య అతిధిలకు విన్నవించారు.చేవెళ్లలో కాంగ్రెస్ ను కాపాడటం,కార్యకర్తలకు భరోసా నీచ్చేది భీమ్ భరత్ మాత్రమే అంటూ ముక్త కంఠాలతో ముఖ్య అతిధిలకు శపదం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా అబ్జర్వర్,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,సంతోష్ కుమార్,దార సింగ్,జిల్లా అధ్యక్షుడు,టీయుఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నర్సింహారెడ్డి,జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ కార్యక్రమ నియోజకవర్గం కో ఆర్డినేటర్ గుత్తా అమిత్ రెడ్డి,రాష్ట్రకాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి,టీపీసిసివైస్ ప్రెసిడెంట్ జనార్ధన్ రెడ్డి,గ్రంధాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,చేవెళ్లవైస్ ప్రెసిడెంట్ ఆగిరెడ్డి,చేవెళ్ళ పీఎసిఎస్ చైర్మన్ డీవీఆర్,యూత్ కాంగ్రెస్ నాయకుడు పెంటా రెడ్డి,మద్దెల శ్రీనివాస్,టేకుల శ్రీనివాస్,ఐదు మండలాల అధ్యక్షులు,కాంగ్రెస్ శ్రేణులు తదితరులున్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### లక్కారం ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ పి.అజరయ్య



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: తెలంగాణలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లక్కారం పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ పి.అజరయ్య ఓ ప్రకటనలో వెల్లడించారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో మే 5 నుండి 20వ తేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామన్నారు. అదేవిధంగా ఎంపికైన విద్యార్థుల జాబితాను పాఠశాల నోటీస్ బోర్డులో ఉంచుతామన్నారు. విద్యార్థులు ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలలో సాధించిన మెరిట్, రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధన ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసి, ఎంఈసి గ్రూపులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి గ్రూపులో 40 సీట్లు కేటాయించబడుతుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫామ్ అందిస్తామని తెలిపారు. విద్యార్థులకు ఎంసెట్, నీట్ లపై కెరీర్ కౌన్సిలింగ్ అందించబడుతుందని తెలిపారు. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న దూరప్రాంత విద్యార్థినీలకు చక్కటి హాస్టల్ వసతి సౌకర్యం ఉన్నదని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని లక్కారం ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ పి.అజరయ్య తెలిపారు.

## రావిర్యాలలో గ్రామసభను బహిష్కరించిన రైతులు

### గ్రామ సభకు సమయానికి స్పెషల్ అధికారి రానందున బహిష్కరించిన బాధిత రైతులు

మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాలలో గ్రామసభను బహిష్కరించిన బాధిత రైతులు.ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 100 మీటర్ల గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ ప్రాజెక్ట్ నిర్మాణ నిమిత్తం ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ నం %-%13నుండి మీర్జాన్ పేట్ వరకు. ఫేస్ - 1లో 18.5 కి.మీ పొడవు భూసేకరణ,నష్టపరిహారం,పునరావాస,పునరుపాది, కల్పనను నిర్వహించదానికి రావిర్యాల వర్డ్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తారని గ్రామంలో డప్పు చాటింపు చేయించారు.అదేవిధంగా భూ బాధిత రైతులు 10 గంటల నుండి వార్డు కార్యాలయంలో భూములకు సంబంధించిన పత్రాలను తీసుకొని వచ్చిన రైతులు స్పెషల్ అధికారి కోసం 12 గం”30 ని.వరకు వేచి చూసిన అధికారి రాకపోవడంతో ఆవేదనకు గురైన రైతులు సమయానికి గ్రామసభకు స్పెషల్ అధికారి రాకపోవడంతో సభను బహిష్కరించిన కొంతమంది రైతులు ఈ సందర్బంగా రైతులు మాట్లాడుతూ సమయపాలన పాటించని అధికారులు 2013 రూల్ 22 (4) చట్ట ప్రకారం గ్రామసభను నిర్వహించే నెలరోజుల ముందు రైతులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా గ్రామ సభను నిర్వహించడం ఏంటని అధికారులను ప్రశ్నించారు.





# ఆపరేషన్ సింధూర్‌లో సైనికుల పాత్ర మరువలేనిది



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: భారత హిందూ పౌరులను పహల్గామ్ లో ఉగ్రవాదులు 26 మందిని పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ కు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ లోని ఉగ్రవాద 8 శిబిరాలను, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను భారత ఆర్మీ ధ్వంసం చేశారు. భారత ఆర్మీకి చౌటుప్పల భారతీయ జనతా పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించి, బాణసంచాలు కాల్చారు. పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశం గర్విస్తుందని, దేశ పౌరులంతా మీ త్రివిధ దళాల సైన్యనికి అండగా ఉంటారన్నారు. లక్షలాది మంది హిందు మహిళలను చెరచి, పిల్లలను, యువకులను నిర్ధాక్షణంగా చంపి పాకిస్తాన్ లో 33 శాతం ఉన్న హిందువులు నేడు కేవలం ఒక శాతానికి పడిపోయిన పరిస్థితి చూస్తే అక్కడ హిందువుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుందన్నారు. పాకిస్తాన్ ను భారత్ వైపు చూడకుండా చేయాలని అన్నారు. పాకిస్తాన్ ను మూడు ముక్కలు గా చేయాలని పార్టీ ఆశిస్తుందని అన్నారు. దశాబ్దాల తరబడి పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుండి చోరబాటుదారులు భారత్ లో కి వచ్చి అంతర్గత%శీ%గా అనేక రాష్ట్రాల్లో హిందువుల పై దాడులు చేస్తున్నారన్నారు. ఇదే అదనుగా భారతలో అక్రమ చొరబాటు దారులని వేరువేయాలని, ప్రపంచానికి ఉగ్రవాదాన్ని , తీవ్రవాదాన్ని తయారుచేసి అందిస్తున్న పాకిస్తాన్ ని ప్రపంచ పటంలో లేకుండా చేయాలని భారత సైన్యాన్ని వేడుకుంటున్నామన్నారు. నరేంద్ర మోడీ సారధ్యంలో ఈ దేశం కోసం అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని ఎలాంటి అల్లర్లు లేకుండా అమలు చేసి సఫలీకృతులై, ఇదే అదనుగా పాకిస్తాన్ పై యుద్ధం చేయవలసిన సమీపంలో భారత్ వైపు ఏ దేశం చూడకుండా జవాబు ఇవ్వాలి అని అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల పాపాలు పండాయి అని అన్నారు. మూల్యం చెల్లించక తప్పదు భారత్ కు అనుకూలంగా పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భానాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, బత్తుల జంగయ్య గౌడ్, ఊడుగు యాదయ్య గౌడ్, చినుకని మల్లేష్ యాదవ్, ఊ డుగు వెంకటేశం గౌడ్, మునగాల తిరుపతిరెడ్డి, మన్నె ప్రతాపరెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, రాధారం సత్తయ్య, కాసుల వెంకటేశం గౌడ్, వనం ధనుంజయ, గోశిక పురుషోత్తం, అల్మాస్ పేట గౌతమ్, ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి, తేలుకుంట్ల శ్రీధర్ బాబు కుమార్, సప్పిడి లింగారెడ్డి, బడుగు కృష్ణ, ఉప్పు ఆంజనేయులు, పోలోజు భాస్కరాచారి, జాల మల్లేష్ యాదవ్, పిసాటి దామోదర్ రెడ్డి, తాటి శ్రీనివాస్, సత్తయ్య, సప్పిడి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌తో మసూద్ ఆజార్‌కు దెబ్బ

### దాడిలో కుటుంబ సభ్యులు సహా పదిమంది మృతి

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని నేలమట్టం చేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్ లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు సమాచారం. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మసూద్ అజార్ సోదరి-ఆమె భర్త, మసూద్ మేనల్లుడు-అతడి భార్య, మేనకోడలు, ఐదుగురు చిన్నారులు మృతి చెందినట్లు- తెలుస్తోంది. ఈమేరకు జైషే వర్గాలను ఉటంకిస్తూ ఆ కథనాలు పేర్కొన్నాయి. వీరితో పాటు- అజార్ అత్యంత సన్నిహితులు నలుగురు మరణించినట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటనేదీ లేదు. భారత్ జరిపిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్ లోని మర్కజ్ సుబాన్‌పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే పథక రచన చేశారు. మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటు-ంబసభ్యులు కూడా దీనిలోనే ఉంటు-న్నట్లు- సమాచారం.

## అంతం కాదిది..ఆరంభం మాత్రమే

### అసలు సినిమా ముందుంది

### ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): అంతం కాదిది ఆరంభం అని భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా అప్పుడే అయిపోలేదు..ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ..మాజీ చీఫ్‌ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి కూడా స్పందించారు. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు. దాడుల సమయంలో మాజీ ఆర్మీ చీఫ్‌ల నుంచి ఈతరహా స్పందన రావడం గమనార్హం. పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారత్ పెద్దఎత్తున విరుచుకుపడింది. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్ర పన్నినట్లు- భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టి.. 'ఆపరేషన్ సిందూర్ ' విజయవంతంగా నిర్వహించినట్లు- సైన్యం ప్రకటించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ మీడియాకు వెల్లడించింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.